VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
రంగారెడ్డి, నల్గొండ : శుక్రవారం 21.08.2026
సంపుటి : 09 సంచిక : 73 , పేజీలు : 12 , వెల:రూ . 5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH
www.velthuru.com



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:

పూర్వ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ప్రజా భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి సీతక్క

ఆయన సేవలను స్మరించుకున్న మంత్రి సీతక్క

## టిపిసిసి క్రమశిక్షణా కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ

- తన వివరణతో కూడిన లేఖను టిపిసిసి క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి గారికి పంపించిన మంత్రి సురేఖ

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:



2

టిపిసిసి క్రమశిక్షణా కమిటీ జారీ చేసిన నోటీసుకు సంబంధించి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారు గురువారం తన వివరణతో లేఖను కమిటి చైర్మన్ మల్లు రవి గారికి పంపించారు.

## స్వర్గీయ మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి ని ఘనంగా నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ వెలుతురు ఆగస్టు 20:



2

స్వర్గీయ మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలోని ములకనూరు అంబేద్కర్ చౌరస్తా లో రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్.

## 25 ఏళ్ల ప్రజా ప్రస్థానానికి ఘన సన్మానం

- మక్తల్ నియోజకవర్గంలో రూ.273 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- మంత్రి వాకిటి శ్రీహరిని ఘనంగా సన్మానించిన మంత్రి సీతక్క



2



3

### వర్షాభావం కొనసాగుతోంది రైతులు అప్రమత్తంగా పంటలు వేసుకోవాలి

- సెప్టెంబర్–అక్టోబర్‌లోనూ వర్షాలు తగ్గితే పరిస్థితి మరింత క్లిష్టం
- ఆశలతో కాదు… అందుబాటులో ఉన్న నీటిని చూసే పంటల ప్రణాళిక
- సాగునీరు–తాగునీటి అవసరాల మధ్య సమతుల్యత తప్పనిసరి
- పులిచింతల వెనుక జలాలతో 53 వేల ఎకరాలకు సాగునీటి భరోసా
- దొండపాడు ఎత్తిపోతల పథకం పనులు డిసెంబర్ నాటికి కీలక దశకు చేరాలి

# అసెంబ్లీ వద్దకు వచ్చాం... బహిరంగ చర్చకు మేం సిద్ధం

- భయపడి తప్పించుకున్న పొంగులేటి!
- 12 నుంచి 2 గంటల వరకు ఎదురుచూశా.. అయినా పొంగులేటి రాలేదు
- అంటే ఆయన తప్పు ఒప్పుకున్నట్టు అర్థం
- మేము ఆధారాలతో వస్తే ఆయన తప్పించుకుని పారిపోయారు
- 22ఏ పై తప్పు జరిగిందని అంటున్నారు.. ఆ తప్పు ఎవరు చేయించారు
- దీనిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఎవరో చేయించారని అనుమానం వ్యక్తం చేశారు




3

- ఎవరు చేయించారో తెలియాలంటే సమగ్ర విచారణ చేపట్టాలి
- రాత్రికి రాత్రే 22ఏ లో నిషేధిత భూముల జాబితాలో పెట్టి బేరసారాలు కుదుర్చుకున్నారు
- దీనిపై లోకాయుక్త, సీబీఐ, ఇతర దర్యాప్తు సంస్థలకు , రాహుల్ బాబాకు కూడా ఫిర్యాదు చేస్తాం



2

### ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ

- వీబీ-జీ రామ్‌జీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణకు ప్రాధాన్యం
- వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, పశుసంవర్ధక శాఖల సమన్వయంతో చర్యలు
- పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నేడు (శుక్రవారం) వన్ డే వర్క్ షాప్

## ప్రతి మనిషికి ఆధార్ చాలా ముఖ్యం

- ఆధార్ లో సవరణలు, సమస్యలనుపరిష్కరించుకునేందుకు నల్గొండ జిల్లా కేంద్రం, హైద్రాబాద్ రోడ్ లో నూతన "ఆధార్ సేవా కేంద్రం" ఏర్పాటు
- జిల్లా ప్రజలతోపాటు, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఆధార్ సేవా కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోండి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




నల్లగొండ వెలుతురు ఆగస్టు 20:

3

ప్రస్తుతం దేశంలో ప్రతి మనిషికి ఆధార్ ముఖ్యమని, అయితే ఆధార్ లో ఏమైనా సవరణలు , సమస్యలుంటే పరిష్కరించుకునేందుకు నల్గొండ జిల్లా కేంద్రం,హైద్రాబాద్ రోడ్ లో (పద్మా నగర్,పాల కేంద్రం వద్ద) నూతనంగా "ఆధార్ సేవా కేంద్రాన్ని"



2

### 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం.. ప్రజలకు పూర్తి భరోసా

- కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదు పరిష్కారమయ్యే వరకు అధికారుల పర్యవేక్షణ
- ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదు
- 22ఏ సమస్యను ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని పనిచేయాలి

## పాలిటెక్నిక్‌ల బలోపేతానికే పునర్వ్యవస్థీకరణ

- విద్యార్థులు, ఉద్యోగుల ప్రయోజనాలకు పూర్తి రక్షణ
- పాలిటెక్నిక్ విద్యను శక్తి పరిధిలోకి తీసుకురావడంపై మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టత
- పరిశ్రమలతో అనుసంధానం.. ఉపాధి అవకాశాల విస్తరణే లక్ష్యం



హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 20:

పాలిటెక్నిక్ విద్యను మరింత బలోపేతం చేయడం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించడం, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలనా పునర్వ్యవస్థీకరణ చేపట్టిందని శక్తి (కార్మిక, ఉపాధి, శిక్షణ & ఫ్యాక్టరీస్) మరియు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.

▶ మిగతా 4లో

### హరీష్ రావు లేఖ పై స్పందించిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

- 22 ఏ పై బి.అర్.ఎస్. అనవసర రాద్దాంతం చేస్తుంది

నిజామాబాద్ వెలుతురు ఆగస్టు 20:



3

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ హరీష్ రావు లేఖ పై స్పందించిన పిసిసి 22 ఏ పై బి.అర్.ఎస్. అనవసర రాద్దాంతం చేస్తుంది. కింది స్థాయిలో జరిగిన తప్పిదం మా దృష్టికి వస్తే లోపాలను సరిదిద్దాలని అధికారులను సీఎం ఆదేశించారు తప్పిదం జరిగిందని సాక్ష్యతు మంత్రి ప్రకటించి సరిదిద్దరు.

### సదరన్ కౌన్సిల్ సమావేశం వేదికగా తెలంగాణ ప్రయోజనాలపై లేఖల ద్వారా మంత్రి తుమ్మల విజ్ఞప్తులు

- భద్రాచలం పరిసర 5 గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని కోరిన మంత్రి తుమ్మల



4

### సమస్యల పరిష్కారమే అసలైన సమాఖ్యవాదం!

- దక్షిణాది అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి పరుగులు: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి



2

### స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి ని పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



2

# స్వర్గీయ మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి ని ఘనంగా...

(మొదటి పేజీ తరువాయి)

రరాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీ గారిని స్మరించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్న..దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన రాజీవ్ గాంధీ గారు, యువతకు ఎన్నో అవకాశాలను కల్పించారు. కేవలం 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి, దేశ ప్రజాస్వామ్య నిర్మాణంలో యువతకు కీలకమైన పాత్ర కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ గారు..భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలనే దూరదృష్టితో ఆయన సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. నేడు మనం చూస్తున్న సమాచార సాంకేతిక, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు ఎంతో కీలకమైనవి.అదేవిధంగా గ్రామీణ భారత అభివృద్ధికి రాజీవ్ గాంధీ గారు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామ పంచాయతీలకు మరిన్ని అధికారాలు, నిధులు అందించడంతో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేశారు. 73వ, 74వ రాజ్యాంగ సవరణలకు ఆయన ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రయత్నాలు స్థానిక సంస్థలకు ప్రజాస్వామ్య బలాన్ని చేకూర్చాయి.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, యువతకు అవకాశాలు, సాంకేతిక పురోగతి, బలమైన ప్రజాస్వామ్యం ఇవన్నీ రాజీవ్ గాంధీ గారి దూరదృష్టికి నిదర్శనాలు.రాజీవ్ గాంధీ గారి ఆలోచనలు, ఆశయాలు, ఆచరణలను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, యువత భవిష్యత్తు కోసం, గ్రామీణాభివృద్ధి కోసం నిరంతరం ప్రజల పక్షాన పనిచేస్తోంది.రాజీవ్ గాంధీ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి మనం అందించే నిజమైన నివాళి.

# టిపిసిసి క్రమశిక్షణా కమిటీకి మంత్రి...

(మొదటి పేజీ తరువాయి)

లేఖలో క్రమశిక్షణా కమిటీకి మంత్రి తన వివరణ ద్వారా స్పష్టతనిచ్చారు. ఆగస్టు 19న తన జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 'కొండా' కుటుంబ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పలుచోట్ల వేడుకలు నిర్వహించడంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారని లేఖలో మంత్రి తెలిపారు. తన స్వస్థలమైన గీసుకొండతో తన కూతురు సుస్మితా పటేల్ కు వున్న ప్రత్యేక అనుబంధం కారణంగా అక్కడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు నిర్వహించిన జన్మదిన వేడుకల్లో తన కుమార్తె కొండా సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారని వివరించారు. ఆ కార్యక్రమంలో తన కుమార్తె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా తన వ్యక్తిగత అభిప్రాయమని మంత్రి స్పష్టం చేశారు. కుటుంబ బాంధవ్యం కారణంగా ఒకరి వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరు రాజకీయంగా బాధ్యత వహించాలనడం, ఆ ప్రాతిపదికన వివరణ కోరడం సముచితం కాదని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేయడం సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని వివరించారు.కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణ గౌరవం ఉందని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ విషయంలో తన ప్రమేయం లేదని గుర్తించి, తనకు జారీ చేసిన నోటీసును ఉపసంహరించుకోవాలని క్రమశిక్షణా కమిటీకి గౌరవపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

# 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం.. ప్రజలకు పూర్తి భరోసా

- **అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

22ఏ నిషేధిత భూముల అంశంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించే దిశగా రెవెన్యూ శాఖ చర్యలను మరింత వేగవంతం చేసిందని కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి దరఖాస్తును కేవలం ఒక ఫిర్యాదుగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకోవాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి గారు స్పష్టం చేశారు. నిజమైన హక్కుదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.22ఏ ఫిర్యాదులకు సంబంధించి ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు వస్తున్న కాల్స్, వాటి పరిష్కారం, ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి, వచ్చిన కాల్స్‌కు ఎలాంటి సమాచారం అందిస్తున్నారు తదితర అంశాలపై బుధవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు సమీక్షించారు. నాలుగు జిల్లాల్లో 22ఏ అంశంపై ప్రస్తుత పరిస్థితి, దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 కాల్స్ వచ్చినట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి వదిలేయకుండా, దరఖాస్తుదారుడి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రార్ తదితర అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు దాని పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.కాల్ సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుపై నిజానిజాలను నిర్ధారించి, దరఖాస్తుదారు పేర్కొన్న సమస్య వాస్తవమా? భూమి 22ఏ జాబితాలోకి ఎందుకు వచ్చింది? దరఖాస్తుదారుడికి అర్హత ఉందా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. పరిశీలన అనంతరం స్పష్టమైన కారణాలతో నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ సమస్యను చెప్పిన తర్వాత పరిష్కారం కోసం మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చూడాలని స్పష్టం చేశారు.ఇప్పటికే సబ్‌రిజిస్ట్రార్లు, తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్ల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులతో పాటు, గడచిన రెండు మూడు రోజుల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఇకపై కొత్తగా వచ్చే దరఖాస్తులు పెండింగ్‌లో పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.22ఏ సమస్య పరిష్కారాన్ని ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు."రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన వ్యక్తి తన సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకంతో బయటకు వెళ్లాలి. వచ్చిన దరఖాస్తును మరో కార్యాలయానికి పంపించి చేతులు దులుపుకోకండి. చివరి వరకు పర్యవేక్షించండి. మీ పనితీరుతో ప్రజల అభిమానాన్ని చూరగొనండి" అని అధికారులకు సూచించారు.అధికారులు సొంత నిర్ణయాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని, ప్రభుత్వ ఆలోచనలు, విధానాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి ని పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

నిజామాబాద్ నగరంలోని వినాయక్‌నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలను, యువత, సాంకేతిక రంగం, స్థానిక సంస్థలకు అధిక ప్రాధాన్యత



కల్పించిన ఆయన దూరదృష్టిని టీ పీసీసీ చీఫ్ స్మరించుకున్నారు.

# 25 ఏళ్ల ప్రజా ప్రస్థానానికి ఘన సన్మానం

**మక్తల్ వెలుతురు ఆగస్టు 20:**

ప్రజా జీవితంలో 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం పూర్తి చేసుకున్న రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని రాష్ట్ర మంత్రి సీతక్క ఘనంగా సన్మానించారు. గురువారం మక్తల్ పట్టణంలోని ద్వారక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి శ్రీహరికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గంలో సుమారు రూ.273 కోట్లతో 25 అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆత్మకూరు, అమరచింత, ఉట్కూర్, నర్వ, కృష్ణ, మాగనూర్, మక్తల్ మండలాల్లో రహదారులు, ఆసుపత్రులు, క్రీడా మైదానాలు, విద్యా సంస్థలు, సాగునీరు, విద్యుత్, గ్రామీణ మౌలిక వసతులు తదితర రంగాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

### 2001 ఆగస్టు 20న రాజకీయ ప్రస్థానం ప్రారంభం

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, 2001 ఆగస్టు 20న తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని, ప్రజల ఆశీర్వాదం, కార్యకర్తల అండదండలతో 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకున్నానని తెలిపారు."నా మాట మన్నించి మక్తల్‌కు వచ్చిన మంత్రి సీతక్కకు హృదయపూర్వక ధన్యవాదాలు. బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడే అక్క సీతక్క. ములుగు నియోజకవర్గానికి ఎలాంటి ప్రాధాన్యతతో నిధులు తీసుకొస్తారో, అదే స్థాయిలో మక్తల్ అభివృద్ధికి కూడా నిధులు అందిస్తున్నారు" అని అన్నారు."మక్తల్‌కు ఇన్ని నిధులు రావడం సంతోషించాలో.. ఇన్నేళ్లు ఈ ప్రాంతం వెనుకబాటుతనానికి గురైనందుకు బాధపడాలో అర్థం కావడం లేదు. గతంలో మక్తల్‌ను ఎవరూ పట్టించుకోలేదు. నేడు రాష్ట్రంలో కొడంగల్‌తో సమానంగా మక్తల్ అభివృద్ధి చెందే దిశగా అడుగులు వేస్తోంది" అని మంత్రి పేర్కొన్నారు.మక్తల్ నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతోందని తెలిపారు. ప్రజల సహకారంతో రాబోయే రెండున్నరేళ్లలో ప్రతి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నానన్నారు."నేను ఎవరికీ భయపడే వ్యక్తిని కాదు. ప్రజల కోసం రోజుకు 18 గంటలు కష్టపడి పనిచేస్తున్నాను. నా బలం, నా బలహీనత కార్యకర్తలే. వార్డు మెంబర్ స్థాయి నుంచి అనేక పదవులు చేపట్టి ఈ స్థాయికి వచ్చాను. నా రాజకీయ జీవితమంతా ప్రజల కోసమే" అని మంత్రి శ్రీహరి అన్నారు.

**మక్తల్‌కు తాను తీసుకొచ్చిన నిధుల్లో ఒక్క అంకె తక్కువైనా రాజకీయాల నుంచి తప్పుకుంటానని మంత్రి శ్రీహరి స్పష్టం చేశారు.**

### ప్రజా ప్రభుత్వంలో మక్తల్‌కు సంక్షేమ ఫలాలు

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మక్తల్ నియోజకవర్గంలో రైతులు, మహిళలు, పేదలు, విద్యార్థులు, కార్మికులు, వెనుకబడిన వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.రైతు రుణమాఫీ కింద 33,788 మంది రైతులకు రూ.363 కోట్లు, రైతు భరోసా కింద 92,949 మంది రైతులకు రూ.153.52 కోట్లు అందించినట్లు తెలిపారు. మహాలక్ష్మి గ్యాస్ పథకం, గృహజ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న వడ్ల కొనుగోలు, బోనస్, రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మొదటి, రెండో దశల్లో కలిపి 5,500 ఇళ్లకు రూ.275 కోట్ల మేర ప్రయోజనం కల్పిస్తున్నామని తెలిపారు.

### మౌలిక వసతులకు భారీగా నిధులు

నియోజకవర్గంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, SDF, అమ్మ ఆదర్శ పాఠశాలలు, FDR, CAF, Sand Tax, PM SHREE వంటి పథకాల ద్వారా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.49 గ్రామ పంచాయతీ భవనాలకు రూ.9.80 కోట్లు, 24 అంగన్‌వాడీ భవనాలకు రూ.2.88 కోట్లు, 72 మహిళా సంఘ భవనాలకు రూ.7.20 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. CMRF ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ ద్వారా 3,942 కుటుంబాలకు రూ.39.46 కోట్ల సహాయం అందించినట్లు తెలిపారు.నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు 33 కేవీ సబ్‌స్టేషన్లు, 132 కేవీ, 220 కేవీ విద్యుత్ వ్యవస్థల అభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు.

### ప్రతి మండలానికి ప్రాధాన్యత

ఆత్మకూరు మండలంలో జూరాల బ్రిడ్జి, 50 పడకల ఆసుపత్రి, పట్టణ అభివృద్ధి, డయాలసిస్ సెంటర్, క్రీడా మైదానం, రహదారులు, కాలువల లైనింగ్, విద్యా సంస్థల భవనాలు తదితర పనులు చేపడుతున్నట్లు తెలిపారు.అమరచింతలో పట్టణ అభివృద్ధి, ఇంటిగ్రేటెడ్ మండల అధికారుల సముదాయం, లిఫ్ట్ ఇరిగేషన్, పోలీస్ స్టేషన్, రహదారులు, చెరువు సుందరీకరణ, గోదాముల నిర్మాణం వంటి పనులు జరుగుతున్నాయని వివరించారు.

ఉట్కూర్‌లో మక్తల్–నారాయణపేట నాలుగు లైన్ల రహదారి, లిఫ్ట్ ఇరిగేషన్, క్రీడా మైదానం, రహదారులు, వెంటెడ్ రోడ్డు డ్యామ్‌లు తదితర పనులు చేపడుతున్నట్లు తెలిపారు.నర్వ మండలంలో విద్యా సంస్థలు, క్రీడా మైదానం, రహదారులు, హైలెవల్ బ్రిడ్జిలు, కోయిల్‌సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ తదితర పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.కృష్ణ, మాగనూర్ మండలాల్లో రహదారులు, ఆసుపత్రులు, కార్యాలయ భవనాలు, బ్యారేజ్ కం బ్రిడ్జి, గోదాములు తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు.మక్తల్ మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, 150 పడకల ఆసుపత్రి, డయాలసిస్ సెంటర్, క్రీడా మైదానం, R&R సెంటర్, పట్టణ అభివృద్ధి, ఫైర్ స్టేషన్, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, డిగ్రీ కళాశాల, ఏటీసీ సెంటర్, బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్, రాష్ట్ర స్థాయి పశు కృత్రిమ గర్భధారణ శిక్షణ కేంద్రం తదితర కీలక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు తెలిపారు.

### శ్రీహరి ప్రస్థానం ఆదర్శం: మంత్రి సీతక్క

మంత్రి సీతక్క మాట్లాడుతూ, మంత్రి వాకిటి శ్రీహరి 25 ఏళ్లుగా ప్రజల కోసం కష్టపడుతూ ఈ స్థాయికి ఎదిగారని, ఆయన రాజకీయ ప్రస్థానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు."శ్రీహరి అన్న ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉంది. మక్తల్ అభివృద్ధికి సుమారు రూ.1,800 కోట్ల మేర నిధులు తీసుకురావడానికి ఆయన కృషి చేశారు. 25 ఏళ్ల కష్టానికి మంత్రి పదవి దక్కడం ఆయన జీవితానికి సార్థకత" అని సీతక్క పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ జయంతి రోజునే శ్రీహరి రాజకీయ ప్రస్థానం ప్రారంభం కావడం విశేషమని, గ్రామ పంచాయతీల బలోపేతానికి రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని గుర్తుచేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తోందని చెప్పారు. సన్న బియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు."మీరు పదేళ్లలో చేయనిది మేము రెండేళ్లలో చేసి చూపించాం. వెనుకబడిన నియోజకవర్గాలను ముందుకు తీసుకెళ్లాలనే పట్టుదలతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటున్నారు" అని సీతక్క అన్నారు.ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు మానుకోవాలని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని మంత్రి సీతక్క సూచించారు. మక్తల్ అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న పనుల వివరాలను ప్రజలు తెలుసుకునేలా గ్రామాల్లో పంపిణీ చేస్తున్న బుక్‌లెట్లను ప్రతి ఒక్కరూ చదవాలని కోరారు.జన్మనిచ్చిన గడ్డకు రుణం తీర్చుకోవాలనే లక్ష్యంతో మంత్రి వాకిటి శ్రీహరి పనిచేస్తున్నారని, మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 20:**

ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు వీబీ–జీ రామ్‌జీ పథకం కింద చేపట్టాల్సిన పనులు, సమగ్ర వ్యవసాయ చెరువుల నిర్మాణం, వివిధ శాఖల మధ్య సమన్వయం, గ్రామస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ వర్క్‌షాప్‌లో ప్రధానంగా చర్చించనున్నారు.రాజేంద్రనగర్‌లోని టీజీఐఆర్డీలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వర్క్‌షాప్ కొనసాగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందించడం, నీటి వనరులను అభివృద్ధి చేయడం, వ్యవసాయానికి అవసరమైన నీటి లభ్యతను పెంచడం, గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.వీబీ–జీ రామ్‌జీ పథకం ద్వారా ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి, వాటిని సమర్థవంతంగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నారు. అదే విధంగా సమగ్ర వ్యవసాయ చెరువుల నిర్మాణం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, వ్యవసాయానికి నీటి భద్రత కల్పించడం వంటి అంశాలపై చర్చ జరుగుతుంది.వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, పశుసంవర్ధక శాఖలు తమ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా అధికారులు వివరించనున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం ద్వారా గ్రామాల్లో నీటి సంరక్షణ, వ్యవసాయ ఉత్పాదకత, పశుసంపద, మత్స్య సంపద అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించనున్నారు.వర్క్‌షాప్‌కు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల కార్యదర్శులు, టీజీఐఆర్డీ సీఈఓ, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరవుతారు.జిల్లాల నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు), జిల్లా సీఈఓలు, డీర్డీఓలు, డీపీఓలు, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారులు పాల్గొంటారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీఎస్‌పీపీ) అంశంపై చర్చ కోసం 31 మంది సర్పంచ్‌లు సైతం హాజరవుతారు.వర్క్‌షాప్‌లో ఉదయం మొదటి సెషన్‌లో ఎల్‌నినో పరిస్థితి, దాని ప్రభావం, వీబీ–జీ రామ్‌జీ ద్వారా చేపట్టాల్సిన కౌంటర్ చర్యలను వివరిస్తారు. అనంతరం సమగ్ర వ్యవసాయ చెరువులపై శాఖల వారీగా మార్గదర్శకాలు, సంబంధిత శాఖల సర్క్యులర్లను విడుదల చేస్తారు.మొదటి సెషన్‌లోనే సమగ్ర గ్రామపంచాయతీ ప్రణాళికను ప్రారంభించి, దాని విధానం, అమలుపై ప్రజెంటేషన్ ఇస్తారు. అనంతరం రెండో సెషన్‌లో వీబీ–జీ రామ్‌జీ ద్వారా ఎల్‌నినోను ఎదుర్కొనే యాక్షన్ ప్లాన్, సమగ్ర వ్యవసాయ చెరువులపై ప్రజెంటేషన్, వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, పశుసంవర్ధక శాఖల పాత్రపై విడివిడిగా చర్చలు జరుగుతాయి.మధ్యాహ్నం వీబీ–జీ రామ్‌జీ కింద వికసిత్ భారత్ గ్రామ ప్రణాళిక తయారీపై చర్చిస్తారు. అనంతరం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై చర్చ ఉంటుంది. జీపీఎస్‌పీపీ ప్రణాళిక, సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌పై సంబంధిత అధికారులు వివరిస్తారు. దీంతో పాటు చేయూత పింఛన్లు, గ్రామ పంచాయతీల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక వనరులపై చర్చ జరుగుతుంది.ఈ వర్క్‌షాప్‌లో ప్రధానంగా నాలుగు అంశాలపై సెషన్లు ఉంటాయి. వీబీ–జీ రామ్‌జీ ద్వారా ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు వ్యవసాయ చెరువుల వినియోగం, వికసిత్ భారత్ గ్రామ ప్రణాళిక, జీపీఎస్‌పీపీ, పంచాయతీ అభివృద్ధి, చేయూత పింఛన్ల అవగాహన కల్పిస్తారు. వర్క్ పాష్ ద్వారా క్షేత్రస్థాయి అధికారుల అభిప్రాయాలు, కార్యాచరణ ప్రణాళికలను సమన్వయం చేయనున్నారు.ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు గ్రామస్థాయిలో చేపట్టాల్సిన పనులు, శాఖల మధ్య సమన్వయం, వ్యవసాయ చెరువుల అభివృద్ధి, వికసిత్ భారత్ గ్రామ ప్రణాళిక, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తదితర అంశాలపై స్పష్టమైన కార్యాచరణ దిశను రూపొందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కారమే అసలైన సమాఖ్యవాదం!

- **32వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది**

**మహాబలిపురం వెలుతురు ఆగస్టు 20:**

కేంద్ర–రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడంతో పాటు తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయడమే సహకార సమాఖ్యవాద స్ఫూర్తి అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భిన్నమైన ప్రయోజనాలు ఎదురైనప్పుడు కూడా న్యాయబద్ధమైన పరిష్కారాన్ని కనుగొనగలగడమే సమాఖ్య వ్యవస్థకు అసలైన పరీక్ష అని ఆయన పేర్కొన్నారు.మహాబలిపురంలో జరిగిన 31వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో ఆయన తెలంగాణ వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీషన్, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ఇతర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహాబలిపురంలోని చారిత్రక కట్టడాలను ప్రస్తావించారు. బలమైన నిర్మాణానికి ప్రతి భాగం ఒకేలా ఉండాల్సిన అవసరం లేదని, ప్రతి భాగం తన వంతు భారాన్ని మోయాల్సి ఉంటుందని అన్నారు. భారత సమాఖ్య వ్యవస్థ కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని పేర్కొన్నారు. భిన్నమైన ప్రయోజనాలను న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, సమర్థవంతంగా సమన్వయం చేయగల సంస్థలు ఉండటమే నిజమైన సమాఖ్యవాదమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారుపెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, ప్రతిభ కోసం రాష్ట్రాల మధ్య పోటీ సహజమేనని ఆయన చెప్పుకొచ్చారు. నదులు, విద్యుత్ గ్రిడ్లు, కార్మికులు, వ్యాపారాలకు రాష్ట్ర సరిహద్దులు అడ్డంకులు కావని డిప్యూటీ సీఎం చెప్పారు. సమస్యలు రాష్ట్ర సరిహద్దులను ప్రభుత్వ ఫైళ్ల కంటే వేగంగా దాటుతాయి భట్టి చమత్కరించారు. ఈ పరస్పర ఆధారిత పరిస్థితుల నేపథ్యంలో దక్షిణ ప్రాంతీయ మండలి వంటి సంస్థల ప్రాధాన్యత మరింత పెరుగుతోందన్నారు. నిబంధనలు స్పష్టంగా ఉండడంతో పాటుగా అన్ని రాష్ట్రాలకు ఒకే నిబంధనలు వర్తించాలని తెలంగాణ కోరుకుంటోందని తెలిపారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ చాలా స్పష్టంగా ఉందని చెప్పారు. ఇప్పటికే ఏర్పాటైన చట్టపరమైన వ్యవస్థల ప్రకారం రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటాను తెలంగాణ కచ్చితంగా కోరుకుంటోందని చెప్పారు. దిగువ రాష్ట్రాల హక్కులకు భంగం కలిగించే ఏకపక్ష చర్యలను అడ్డుకోవాలని, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే సూత్రాలను వర్తింపజేయాలని ఆయన చెప్పారు.తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల కేటాయింపు అంశం ప్రస్తుతం కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్–II పరిధిలో ఉందని ఆయన గుర్తు చేశారు. చట్టపరమైన ప్రక్రియ ద్వారా త్వరగా సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆయన చెప్పారు.

# నేటి నుంచి జిల్లాల వారీగా రెవెన్యూ సమీక్షలు

- క్షేత్రస్థాయిలోనే సమస్యలకు పరిష్కారం చూపే దిశగా
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాచరణ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**



ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత చేరువ చేయడం, భూ సంబంధిత సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కారం చూపడమే లక్ష్యంగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాల వారీగా సమీక్షలకు శ్రీకారం చుడుతున్నారు.శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే ఈ సమీక్షలు కేవలం అధికారిక సమావేశాలకే పరిమితం కాకుండా.. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలను నిర్దేశించే విధంగా కొనసాగనున్నాయి.హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాల సమీక్షలను హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించడంతో పాటు, దూర ప్రాంత జిల్లాలకు మంత్రి స్వయంగా వెళ్లి అక్కడే సమీక్షలు నిర్వహించనున్నారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు, సబ్ రిజిస్ట్రార్లతో సహా సంబంధిత శాఖల అధికారులందరూ ఈ సమీక్షల్లో పాల్గొంటారు.ఆయా ప్రాంతాలకు సంబంధించిన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను కూడా సమీక్షల్లో భాగస్వాములను చేసి.. ప్రజల నుంచి వస్తున్న సమస్యలు, స్థానిక అవసరాలు, పరిష్కరించాల్సిన అంశాలను నేరుగా తెలుసుకునే విధంగా మంత్రిగారు ఈ సమీక్షలను నిర్వహించ నున్నారు

**హౌసింగ్ అమలుపైనా సమీక్ష**

రెవెన్యూ అంశాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, హౌసింగ్ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణ పురోగతి, స్థలాల సమస్యలు తదితర అంశాలను కూడా జిల్లా సమీక్షల్లో మంత్రి పరిశీలించ నున్నారు.

**మొదటి సమీక్ష జగిత్యాలలో..**

జిల్లాల వారీగా చేపట్టనున్న సమీక్షల్లో భాగంగా శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షను జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారు. శనివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్ష జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారు.

# ఫిలిప్పీన్స్ విదేశాంగ కార్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ బృందం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

ఫిలిప్పీన్స్ దేశ రాజధాని మనీలా లోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యుల బృందం గురువారం సందర్శించింది. విదేశాంగ శాఖ అధికారులతో విస్తృత స్థాయిలో చర్చలు జరిపింది. ఫిలిప్పీన్స్ దేశం విదేశాలలో పనిచేసే ప్రవాసుల కోసం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను అత్యుత్తమ విధానాలను తెలంగాణ బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.బృందానికి సారథ్యం వహిస్తున్న కమిటీ ఛైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి గల్ఫ్ కార్మికులకు ఎలా అండగా ఉండాలి అన్న అంశాలపై ఫిలిప్పీన్స్ అధికారులతో విపులంగా చర్చించారు. ఫిలిప్పీన్స్ దేశంలో అమలు చేస్తున్న వలస కార్మికుల విధానాన్ని, తెలంగాణ రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాల్లో నివాసం ఉంటున్న సుమారు 15 లక్షల మంది కార్మికులకు అండగా ఉండేందుకు త్వరలో ఒక విధానాన్ని రూపొందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆది శ్రీనివాస్, డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి తెలిపారు.ఫిలిప్పీన్స్ దేశ పర్యటనలో భారత విదేశాంగ శాఖ ఫస్ట్ సెక్రటరీ నీలేష్ కుమార్ రాయ్ ఈ బృందానికి సంపూర్ణ సహకారాన్ని అందించారు.





# కొండా సుస్మిత వ్యాఖ్యలు బాధాకరం, తీవ్రంగా ఖండిస్తున్నాం

- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

కొండా సుస్మిత వ్యాఖ్యలు బాధాకరం, తీవ్రంగా ఖండిస్తున్నాం

సుస్మిత వ్యాఖ్యల పై మంత్రి కొండా సురేఖ కు షోకాజ్ నోటీసులు ఇచ్చాం .కొండా సురేఖ మంత్రి పదవిలో ఉన్నారు కాబట్టి వివరణ కోరాం.వివరణ ఇచ్చాక తదుపరి చర్యకు తీసుకుంటాం.చిన్నారెడ్డి సీనియర్ నాయకులు , పార్టీ లైన్ దాటితే క్రమ శిక్షణ చర్యలు తప్పవు. అభ్యర్థులను ఎవరు ప్రకటించిన అవి చెల్లవు. పార్టీలో ఓ విధానం ఉంటుంది. ఎన్నికల కమిటీ, CWC నిర్ణయం ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఉంటుంది



# అసెంబ్లీ వద్దకు వచ్చాం... బహిరంగ చర్చకు మేం సిద్ధం

- రాహుల్ కు ఇందులో ఎన్ని ముడుపులు ముడుతున్నాయి?
- ముట్టలేదని నిరూపించుకోవాలంటే చర్యలు తీసుకోవాలి
- మాకు కావాల్సింది క్షమాపణలు కాదు.. రాజీనామా కావాలి
- భూభారతి కాదు.. భూ హారతిగా మారింది
- బీఆర్ఎస్ బినామీ కంపెనీ అయిన ఫీనిక్స్ కంపెనీ నుంచి 15 వేల కోట్ల నిధులు ట్రాన్స్ ఫర్ అయ్యాయి
- ఏంటని అడిగితే బిజినెస్ అన్నాక లావాదేవీలు జరుగుతాయని అంటున్నారు
- ఆయన అసెంబ్లీకి ఇవ్వాళ రాలేదు.. ఆ మాత్రాన ఆయన చేసింది ఒప్పని తేలినట్లు కాదు
- ఆయన వచ్చినా రాకున్నా తప్పు తప్పే..
- ఆయన చేసిన తప్పులకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**



అసెంబ్లీ వద్దకు వచ్చాం... బహిరంగ చర్చకు మేం సిద్ధం: భయపడి తప్పించుకున్న పొంగులేటి

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై చేసిన అవినీతి ఆరోపణలకు సంబంధించిన పూర్తి ఆధారాలతో అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు.మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు ఆధారాలతో అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎదురుచూసినా పొంగులేటి చర్చకు రాలేదన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆధారాలతో వచ్చారని తెలిసి, తన అక్రమాలు బయటపడతాయనే భయంతోనే పొంగులేటి చర్చకు రాకుండా తప్పించుకున్నారని ఆరోపించారు."ప్రజాస్వామ్యంపై నమ్మకం, గౌరవం ఉంటే పొంగులేటి బహిరంగ చర్చకు వచ్చేవారు. తప్పు చేయకపోతే ఆధారాలతో సమాధానం చెప్పేవారు. తప్పు చేశారు కాబట్టే చర్చకు రాకుండా పారిపోయారు. ఆయన రాకపోవడం ప్రజాస్వామ్యంపై ఆయనకు నమ్మకం లేదని నిరూపిస్తోంది" అని విమర్శించారు.ఎందరో తెలంగాణ అమరవీరుల త్యాగాలు, బలిదానాలతో ఈ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తుచేశారు. వారి త్యాగఫలంగా ఏర్పడిన తెలంగాణ సంపదను పొంగులేటి వంటి కాంగ్రెస్ మంత్రులు దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు."పొంగులేటి గారూ... అసెంబ్లీ వద్దకు రండి. 22A పేరుతో ప్రైవేట్ పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చడం, పేదలు, దళితుల భూములను లాక్కోవడం, వేల కోట్ల రూపాయల విలువైన భూముల అక్రమ బదలాయింపులు, క్విడ్ ప్రో కో లావాదేవీలు, కమిషన్ల దందాపై బహిరంగంగా చర్చిద్దాం" అని సవాల్ విసిరారు.ఏ భూమి ఎవరి నుంచి ఎవరికి బదిలీ అయింది? వాటి ద్వారా లబ్ధి పొందిన సంస్థలేవి? 22A జాబితా నుంచి భూములను తొలగించేందుకు వసూలు చేస్తున్న కమిషన్ ఎంత? మంత్రి అయిన తర్వాత పొంగులేటి ఆస్తులు ఎన్ని రెట్లు పెరిగాయి? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ భూ వ్యవహారాల వెనుక కుట్ర ఉందని స్వయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా పొంగులేటి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 300A ప్రజలకు ఆస్తి హక్కును కల్పిస్తుంటే, "కంచే చేనును మేసినట్లు" ప్రభుత్వమే ప్రజల భూములను మింగేస్తోందని మండిపడ్డారు. భూభారతిని "భూహారతి"గా మార్చారని, గత ప్రభుత్వ హయాంలో ధరణి పేరుతో లక్షల ఎకరాలను దోచుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి పేరుతో అదే దోపిడీని కొనసాగిస్తోందని ఆరోపించారు.

ఫీనిక్స్ సంస్థ నుంచి సుమారు ₹15 వేల కోట్ల విలువైన ఆస్తులు పొంగులేటికి సంబంధించిన సంస్థలకు బదిలీ అయ్యాయని ఆరోపిస్తూ—"ఈ బదలాయింపుల వెనుక మతలబేంటి? ఇది క్విడ్ ప్రో కోనా? లేక బ్లాక్ మెయిలా?" అని ప్రశ్నించారు."సారీ" చెప్పి చేతులు దులుపుకొని బాధ్యత నుంచి తప్పించుకోవడం కుదరదన్నారు. తన శాఖలో జరిగిన తప్పులకు చిన్న ఉద్యోగులను బలిపశువులుగా మార్చకుండా పొంగులేటి స్వయంగా బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

# ప్రతి మనిషికి ఆధార్ చాలా ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం, హైద్రాబాద్ రోడ్ లో (పద్మా నగర్,పాల కేంద్రం వద్ద) కేంద్ర యుఐడిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఆధార్ సేవా కేంద్రాన్ని" ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లా కేంద్రంలో ఆధార్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషమని,తెలంగాణ లో ఇది 5 వ కేంద్రమని, ఈ కేంద్రం వల్ల జిల్లా ప్రజలతో పాటు,నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఆధార్ కు సంబంధించిన ఏ సమస్య ఉన్న పరిష్కరించుకోవచ్చని,ఈ కేంద్రం ఆదివారం కూడా తెరిచి ఉంటుందని తెలిపారు.జిల్లాలో 100 సంవత్సరాలు పైబడిన వారు 200 మంది ఉన్నట్టు జిల్లా కలెక్టర్ ద్వారా తెలిసిందని, సాంకేతిక సమస్య వల్ల వారి పుట్టిన తేదీ తప్పుగా వచ్చిందని, అయితే సంబంధిత తహసిల్దార్ల ద్వారా వారిని నల్గొండ ఆధార్ సేవా కేంద్రానికి పిలిపించి వారి పుట్టిన తేదీ,వయసు సరిచేయాలని కలెక్టర్ కు సూచించారు. పైసా ఖర్చు లేకుండా, హైదరాబాద్ వెళ్లే పని లేకుండా ఆధార్ లోని సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇది చక్కటి అవకాశమని,అందువల్ల జిల్లా ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ యుఐడిఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రంలో ఆధార్ లో ఏమైనా తప్పులు ఉంటే హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా నల్గొండ పట్టణంలోని ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రానికొచ్చి నిర్దేశించిన రుసుము చెల్లించి సవరణలు చేసుకోవచ్చని తెలిపారు. అప్పుడే పుట్టిన శిశువు మొదలుకొని ,5 సంవత్సరాల వయసు వరకు ఈ ఆధార్ సేవా కేంద్రంలో ఆధార్ కార్డు కు నమోదు చేసుకోవచ్చని, నిర్ణీత పని దినాలు, నిర్మిత వేళల్లో ఈ కేంద్రం పనిచేస్తుందని, అందువల్ల జిల్లాలోని ప్రజలు ఆధార్ సేవా కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఈడీఎం దుర్గారావు, యూఐ డి ఐ ఆధార్ సేవ కేంద్రం ఏజెన్సీ ప్రతినిధి భారతి, తదితరులు ఉన్నారు.

# హరీష్ రావు లేఖ పై స్పందించిన...

(మొదటి పేజీ తరువాయి)

22 ఏ వల్ల భూదందా, భూముల అన్యాక్రాంతానికి అవకాశం ఉండదు.

మా ప్రభుత్వం లో సామాన్యులకు అన్యాయం జరిగితే గాంధీ భవన్ తలుపులు తట్టవచ్చు.

పోచారం విషయం లో స్పందించిన పీసీసీ

పోచారం ఇటీవల చేసిన వ్యాఖ్యల పై ఆయన తో మాట్లాడాం

ఆయన ఆవేదన ను అర్థం చేసుకున్నాం

నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ లో సీనియర్ నేతలకు 70 శాతం పదవులు ఇస్తాం

బాన్సువాడ లో పాత కొత్త నేతల కలయిక తో ముందుకు వెళ్తాం.పోచారం కాంగ్రెస్ సిద్ధాంతాలకు , సంక్షేమానికి మద్దతుగా ఉన్నారు.

# వర్షాభావం కొనసాగుతోంది రైతులు అప్రమత్తంగా పంటలు వేసుకోవాలి

- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్‌నగర్, వెలుతురు ఆగస్టు 20:**

ఆకాశం వైపు ఆశగా చూడటం రైతుకు అలవాటే... కానీ ఆకాశం కరుణిస్తుందనే ఆశ ఒక్కటే సాగుకు ఆధారం కాకూడదని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు.రాష్ట్రంలో కొనసాగుతున్న వర్షపాతం లోటు నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ముఖ్యంగా సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనూ అంచనాల మేరకు వర్షాలు బలహీనంగా ఉంటే పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు.సూర్యాపేట జిల్లాలో మహాత్మాగాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం పనులను గురువారం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి, జిల్లాలో సాగునీటి పరిస్థితి, ప్రాజెక్టుల పురోగతి, జలాశయాల్లో నీటి లభ్యతపై సమీక్షించారు. వర్షపాతం, జలాశయాల్లో నిల్వలు, ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలను ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తోందని, అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను అత్యంత వివేకంతో వినియోగించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.వర్షపాతం లోటు కారణంగా నాగార్జునసాగర్ సహా ప్రధాన జలాశయాలకు ఆశించిన స్థాయిలో ప్రవాహాలు చేరడం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో భవిష్యత్తులో వర్షాలు కురుస్తాయనే అంచనాలపై కాకుండా, ప్రస్తుతం వాస్తవంగా అందుబాటులో ఉన్న నీటి నిల్వలను ప్రామాణికంగా తీసుకునే సాగునీటి విడుదలపై నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వేసవికాలం పూర్తయ్యే వరకు, వచ్చే వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు ప్రజల తాగునీటి అవసరాలకు సరిపడా నిల్వలను కాపాడుకోవడం ప్రభుత్వానికి అత్యంత కీలక బాధ్యత అని స్పష్టం చేశారు.ఎల్‌నినో అనేది హుజూర్‌నగర్‌కో, సూర్యాపేట జిల్లాకో, తెలంగాణకో పరిమితమైన పరిణామం కాదని, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ వ్యవస్థలను ప్రభావితం చేసే పరిస్థితి అని మంత్రి వివరించారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న విస్తృత మార్పులను అర్థం చేసుకుని, మనకు వాస్తవంగా లభ్యమవుతున్న జలవనరుల ఆధారంగానే వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు."వర్షం వస్తుందనే ఆశతో పంట వేయడం కన్నా... పంట చివరి వరకు నీరు అందుతుందా లేదా అన్న భరోసాతో నిర్ణయం తీసుకోవాలి. రైతులు తమకు అందుబాటులో ఉన్న నమ్మకమైన నీటి వనరులను అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలి. సాగుకు నీరు ఇవ్వగలిగిన చోట రైతును ఆదుకుంటాం. అదే సమయంలో వేసవి దాటి వచ్చే వర్షాకాలం వరకు ప్రజల గొంతు తడిపే తాగునీటిని కూడా కాపాడుకోవాలి" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.సాగునీరు, తాగునీరు రెండూ ప్రజల జీవనాధారాలేనని, ఒకదాని కోసం మరొక దానిని ప్రమాదంలోకి నెట్టే విధానం ప్రభుత్వానికి లేదన్నారు. జలాశయాల్లో వినియోగానికి అందుబాటులో ఉన్న వాస్తవ నిల్వలు, ఎగువ నుంచి వచ్చే విశ్వసనీయ ప్రవాహాలు, రానున్న కాలంలో వర్షపాతంపై శాస్త్రీయ అంచనాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే నీటి విడుదలపై నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షాలు తగ్గే అవకాశాలపై వస్తున్న వాతావరణ అంచనాలను వ్యవసాయ, జల నిర్వహణ నిర్ణయాల్లో తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉందన్నారు.ఈ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలోనే కృష్ణా జలాలపై ఆధారపడిన ప్రాంతాలకు ప్రత్యామ్నాయ సాగునీటి భద్రత కల్పించే మహాత్మాగాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకానికి మరింత ప్రాధాన్యం ఏర్పడిందని మంత్రి పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో సుమారు 53 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. దాదాపు 19,297 కుటుంబాలకు ప్రత్యక్ష ప్రయోజనం కలగనుండగా, వారిలో సుమారు 5,080 గిరిజన కుటుంబాలు, 3,540 షెడ్యూల్డ్ కులాల కుటుంబాలు ఉన్నాయని వివరించారు.నాగార్జునసాగర్‌లో అవసరమైన స్థాయిలో నీటి లభ్యత లేని సందర్భాల్లో రైతాంగానికి ప్రత్యామ్నాయ భరోసా కల్పించేలా పులిచింతల ప్రాజెక్టు వెనుక జలాల నుంచి నీటిని ఎత్తిపోసే విధంగా ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. వాతావరణ అనిశ్చితి పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇటువంటి ప్రత్యామ్నాయ జలవనరులే భవిష్యత్తులో రైతాంగానికి రక్షణ కవచంగా నిలుస్తాయని మంత్రి అభిప్రాయపడ్డారు.పథకంలో భాగంగా నిర్మించాల్సిన దాదాపు 40 కిలోమీటర్ల కాలువల వ్యవస్థలో ఇప్పటికే సుమారు 30 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. రెండు పంపులు, మోటార్లు ప్రాజెక్టు ప్రాంతానికి చేరుకున్నాయని, మిగిలిన రెండు సెట్లు సెప్టెంబర్ నెలాఖరులోగా చేరే అవకాశం ఉందన్నారు. పంప్‌హౌస్, ప్రధాన కాలువ, గేట్ రెగ్యులేటర్, డెలివరీ వ్యవస్థతో పాటు మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేసి, ప్రధాన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగాలని ఇంజినీర్లను ఆదేశించారు.థకం నిర్వహణకు అత్యంత కీలకమైన ప్రత్యేక 132 కేవీ సబ్‌స్టేషన్ పనులను కూడా తక్షణమే వేగవంతం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. సాగునీటి వ్యవస్థ సిద్ధమైన తర్వాత విద్యుత్ మౌలిక సదుపాయాల కారణంగా ఒక్కరోజు కూడా నీటి విడుదల ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. ప్రాజెక్టు పనులతో సమాంతరంగానే విద్యుత్ వ్యవస్థను పూర్తి చేయాలని సూచించారు.స్తుత వర్షపాతం పరిస్థితి ప్రభుత్వానికి రెండు బాధ్యతలను ఒకేసారి గుర్తుచేస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఒకవైపు శాశ్వత సాగునీటి మౌలిక సదుపాయాలను వేగంగా పూర్తి చేయాలి... మరోవైపు ప్రస్తుతం చేతిలో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా, శాస్త్రీయంగా వినియోగించుకోవాలన్నారు. నమ్మకమైన జలవనరులు ఉన్న ప్రాంతాల్లో రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, అయితే ప్రకృతి ఇస్తుందనే ఆశలపై కాకుండా ప్రకృతి ఇప్పటికే ఇచ్చిన నీటి లెక్కల ఆధారంగానే సాగు ప్రణాళికలు ఉండాలని సూచించారు.సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనూ వర్షపాతం బలహీనంగా ఉంటే నీటి వనరులపై మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున రైతులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోరారు. "నీరు ఉన్నంతవరకు రైతుకు భరోసా కల్పిస్తాం... అదే నీటితో ప్రజల తాగునీటి భవిష్యత్తునూ కాపాడుతాం. ప్రతి నీటి చుక్క వెనుక ఒక పంట ఉంది... ఒక కుటుంబం ఉంది... ఒక గ్రామం దాహం ఉంది. అందుకే ప్రతి నిర్ణయం బాధ్యతతోనే ఉండాలి" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.మంత్రి పర్యటన, సమీక్షలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహతో పాటు నీటిపారుదల, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గోల్కొండ చక్రవర్తి చరిత్రకు పతాకమై

## పంజాల జైహింద్ గౌడ్ గారి చారిత్రక పోరాటానికి అంకితం

25 ఏళ్ల పయనం కాదు...
పాపన్న చరిత్ర కోసం సాగిన మహా
ఉద్యమం, సర్దార్ పాపన్న సినిమా హీరోగా,
ప్రతి ఊర్లో పాపన్న విగ్రహం స్థాపన
లక్ష్యంగా,
ప్రతి హృదయంలో పాపన్న స్ఫూర్తిగా
మారిన ప్రయాణం!
మరచిపోయిన చరిత్రను మేల్కొలిపి,
మరుగునపడ్డ వీరుని వెలుగులోకి తెచ్చి,
"సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్" పేరు
ప్రతి నోట పలికేలా చేసిన
అలుపెరుగని పోరాట యోధుడు ——
పంజాల జైహింద్ గౌడ్!
ప్రతి ఊర్లో విగ్రహం పెట్టి, పాపన్న చిత్రం
ద్వారా
పాపన్న భావజాలం గుండెల్లో నింపి,
"మన వీరుడికి మనమే గౌరవం
తెచ్చుకోవాలి"
అని ప్రజల్లో చైతన్య జ్యోతి వెలిగించారు.
రోజులు మారినా... సంకల్పం మారలేదు,
అడ్డంకులు వచ్చినా... అడుగు వెనక్కి
పడలేదు,
ఒక్కరి కోసం కాదు ——
ఒక చరిత్రకు గుర్తింపు కోసం
రెండు దశాబ్దాలుగా సాగింది ఈ పోరాటం!
ఆ కృషికి నేడు తెలంగాణ సాక్ష్యమైంది,
ఆ స్వప్నానికి ట్యాంక్‌బండ్ సాక్ష్యమైంది,
పాపన్న మహారాజ్ విగ్రహం నిలిచిన వేళ
ఎన్నో ఏళ్ల పోరాటానికి
ఒక చారిత్రక గౌరవం లభించింది!
విగ్రహం నిలిచింది అంటే కేవలం శిల
కాదు,
వెనుక నిలిచింది ఒక ఉద్యమ గాథ,
వెనుక నిలిచింది వేలాది స్వరాల ఆకాంక్ష,




వెనుక నిలిచింది జైహింద్ గౌడ్ గారి
అలుపెరుగని చరిత్ర ప్రచార యాత్ర!
పాపన్న పేరు చిరస్థాయిగా నిలవాలి,
పాపన్న ఆశయం తరతరాలకు చేరాలి,
తెలంగాణ నేలపై ఆయన కీర్తి సూర్యుడిలా
వెలుగుతూ ఉండాలి!
చరిత్రను చదివినవారు ఎందరో...
చరిత్రను చెప్పినవారు ఎందరో...
కానీ చరిత్రకు గౌరవం దక్కే వరకు
పోరాడినవారు కొందరే!
ఆ కొందరిలో ముందువరుసలో
ఒక పేరు ఎప్పటికీ నిలవాలి
పంజాల జైహింద్ గౌడ్!
పాపన్నకు విగ్రహం మాత్రమే కాదు... ప్రజల
గుండెల్లో స్థానం కల్పించిన ఈ ఇరవై ఏళ్ల
చారిత్రక కృషికి తెలంగాణ శిరసు వంచి
వందనం చేయాలి!
జై జై సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్!!



---

## వనమహోత్సవంలో మొక్కలు నాటిన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్





- అడవులు అంతరించిపోతున్నాయి
- చెట్ల పెంపకంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి
- మొక్కలు నాటడంపై ప్రజల్లో చైతన్యం రావాలి
- ప్రకృతి అంతరించి పోతే మానవాళి అంతరించి పోతుంది
- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి
- పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు

**ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చు**

**నిజామాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

నిజామాబాద్‌లో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వనమహోత్సవంలో భాగంగా మల్లారం గండి వద్ద నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటి పర్యావరణ పరిర క్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతా వరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్‌ల బలోపేతానికే పునర్వ్యవస్థీకరణ

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయంలో గురువారం వివేక్ వెంకటస్వామి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్‌లను కమిషనరేట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (CTE) పరిధి నుంచి కమిషనరేట్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ (CET) పరిధిలోకి తీసుకువస్తూ ప్రభుత్వం జూన్ 16, 2026న జీఓ 97 జారీ చేసిందని మంత్రి తెలిపారు. ఈ నిర్ణయం పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేయడానికి, దాని గుర్తింపును మార్చడానికి కాదని.. కేవలం పరిపాలనా పునర్వ్యవస్థీకరణ మాత్రమేనని స్పష్టం చేశారు.పాలిటెక్నిక్‌లు, ఐటీఐలు/అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ATCs), యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (YISU)లను CET పరిధిలోకి తీసుకురావడం ద్వారా సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల అవసరాలను ఒకే సమగ్ర వ్యవస్థలోకి తీసుకురావడం జరుగు తుందని చెప్పారు.

పాలిటెక్నిక్‌ల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి జేఏసీ ప్రతినిధులతో ప్రభుత్వం చర్చలు జరిపిందని మంత్రి తెలిపారు. జేఏసీ ఛైర్మన్ నాగరాజు, కన్వీనర్ సురేశ్ తదితరులతో జరిగిన చర్చల్లో వారి అభిప్రాయాలు, సందేహాలు, ఆందోళనలను ప్రభుత్వం వివరంగా తెలుసుకుందని చెప్పారు. ఈ చర్చల్లో విద్యాశాఖ కమిషనర్ శ్రీ దేవసేన, శక్తి శాఖ కార్యదర్శి హరిచందన, కార్మిక, ఉపాధి కల్పన శాఖకు చెందిన ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగుల ప్రయోజ నాలకు ఎలాంటి నష్టం కలగకుండా పునర్వ్యవస్థీకరణను అమలు చేసే అంశంపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు.

### మూడేళ్ల డిప్లొమాలో మార్పుల్లేవు

పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్రస్తుతం అమల్లో ఉన్న మూడేళ్ల AICTE గుర్తింపు పొందిన డిప్లొమా కోర్సు యథావిధిగా కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. కోర్సు వ్యవధి, గుర్తింపు, విద్యా స్వరూపంలో ఎలాంటి మార్పు ఉండదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన పాలిటెక్నిక్ ఫీజు యథాతథంగా కొనసాగుతుందని చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం పడేలా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.

### TG ECET లేటరల్ ఎంట్రీ కొనసాగింపు

పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులు TG ECET ద్వారా ఇంజినీరింగ్ కళాశాలల్లో లేటరల్ ఎంట్రీ పొందే విధానం యథావిధిగా కొనసాగుతుందని మంత్రి తెలిపారు. ATCల్లో ప్రస్తుతం EWS విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.2,000 స్టైపెండ్‌ను పాలిటెక్నిక్ విద్యార్థులకు కూడా వర్తింపజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఇది అదనపు ప్రయోజనం కల్పిస్తుందని తెలిపారు. అదేవిధంగా CET పరిధిలో అమలవుతున్న సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్‌కు పాలిటెక్నిక్ విద్యార్థులు కూడా అర్హత పొందను న్నారని చెప్పారు.

### పరీక్షల నిర్వహణలో ఎలాంటి మార్పు లేదు

State Board of Technical Education and Training (SBTET)ను మాత్రం రెండు విభాగాలుగా పునర్వ్యవస్థీకరించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో పాలిటెక్నిక్ విభాగం CET పరిధిలో ప్రత్యేక యూనిట్‌గా పనిచేస్తుందన్నారు. పాలిటెక్నిక్ ప్రవేశాలు, పరీక్షలు, డిప్లొమా పరీక్షల నిర్వహణ, సంబంధిత విద్యా వ్యవహారాలను ఈ విభాగమే కొనసాగిస్తుందన్నారు.

## సదరన్ కౌన్సిల్ సమావేశం వేదికగా తెలంగాణ ప్రయోజనాలపై లేఖల

**మహాబలిపురం వెలుతురు ఆగస్టు 20:**

కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్‌షా అధ్యక్షతన మహాబలిపురంలో జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్న ఈ సమావేశంలో తెలంగాణ తరఫున ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత–జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర విభజనతో మిగిలిన అంశాల పరిష్కారం, అంతర్రాష్ట్ర సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది.సమావేశానికి హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పలు కీలక అంశాలపై లేఖల ద్వారా విజ్ఞప్తులు చేశారు. ముఖ్యంగా భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో తిరిగి విలీనం చేయడం, పెద్దవాగు ప్రాజెక్టు శాశ్వత పునరుద్ధరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వాటా నిధులు అందించడం, ఆయిల్‌పామ్ రైతులకు కనీస హామీ ధర కల్పించడం, భద్రాచలం–ఏలూరు అంతర్రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడం వంటి అంశాలపై మంత్రి వారిని కల్సి విజ్ఞప్తి చేశారు.

### భద్రాచలం పరిసర ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలి

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భద్రాచలం పట్టణానికి భౌగోళికంగా, పరిపాలనా పరంగా అత్యంత సమీపంలో ఉన్న ఐదు గ్రామ పంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీల పరిధిలోని 19 రెవెన్యూ గ్రామాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తిరిగి విలీనం చేయాలని కోరారు. ఈ గ్రామాల మొత్తం భౌగోళిక విస్తీర్ణం 11,122.01 ఎకరాలుగా లేఖలో పేర్కొన్నారు.ప్రస్తుతం ఈ గ్రామాలు తెలంగాణ భూభాగాల మధ్య, గోదావరి నది, రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల మధ్య ఒక ప్రత్యేక భౌగోళిక పరిస్థితిలో ఉండటంతో ప్రజలకు పరిపాలనా సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయని మంత్రి వివరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం సుమారు 282 కిలోమీటర్ల దూరంలో ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కేవలం 40 కిలోమీటర్ల దూరంలోనే ఉందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, నిత్యావసర వస్తువుల రవాణాలో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల కారణంగా గిరిజన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దులకు సమీపంలో, గతంలో నక్సల్ ప్రభావిత ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో పోలీసు, భద్రతా వ్యవస్థల మధ్య సమన్వయానికి కూడా ప్రస్తుత భౌగోళిక పరిస్థితి సమస్యగా మారుతోందని మంత్రి తెలిపారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం తెలంగాణలో ఉండగా, ఆలయానికి సంబంధించిన గణనీయమైన భూములు పురుషోత్తపట్నంలో ఉండటం వల్ల ఆలయ పరిపాలనలోనూ ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు.ఈ అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను జోక్యం చేసుకొని, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ అనంతరం ఏర్పడిన భౌగోళిక అసమానతను సరిదిద్దేలా ఐదు గ్రామ పంచాయతీలను, వాటి పరిధిలోని 19 రెవెన్యూ గ్రామాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తిరిగి చేర్చే ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి కోరారు. ఇదే అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కూడా మంత్రి విజ్ఞప్తి చేశారు.

### పెద్దవాగు ప్రాజెక్టు పునరుద్ధరణకు ఏపీ వాటా నిధులు ఇవ్వాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి వద్ద ఉన్న పెద్దవాగు మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు 2024 జూలై 18న కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో శాశ్వత పునరుద్ధరణ పనులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వాటా నిధులను వెంటనే అందించాలని మంత్రి తుమ్మల కోరారు.ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం 16,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుండగా, అందులో 13,640 ఎకరాలు ఆయకట్టు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉందని, ప్రాజెక్టు దెబ్బతిన్న వెంటనే తెలంగాణ ప్రభుత్వం రింగ్‌బండ్ నిర్మాణం సహా తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు చేపట్టి రెండు రాష్ట్రాల ఆయకట్టుకు నీరందేలా చర్యలు తీసుకుందని తెలిపారు. అయితే శాశ్వత పునరుద్ధరణకు రూ.92.20 కోట్లు అంచనా వేయడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్‌లోనే 85.25 శాతం ఆయకట్టు ఉన్నందున, శాశ్వత పునరుద్ధరణ వ్యయాన్ని నిష్పత్తి ప్రాతిపదికన పంచుకొని అవ సరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి చంద్రబాబు నాయుడిని కోరారు. ఈ అంశంపై గత ఫిబ్రవరిలోనే విజ్ఞప్తి చేసినప్పటికీ నిర్ణయం పెండింగ్‌లో ఉందని, రైతుల ప్రయోజనాల దృష్ట్యా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

### ఆయిల్‌పామ్ రైతులకు టన్నుకు రూ.25 వేల కనీస హామీ ధర

ఆయిల్‌పామ్ సాగు రైతుల ఆదాయ భద్రత కోసం ఆయిల్ పామ్ గెలల (FFBs) టన్నుకు కనీస హామీ ధర రూ.25,000గా నిర్ణయించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా సహకరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ఆయిల్‌పామ్ సాగులో ప్రారంభ పెట్టుబడి అధికంగా ఉండటంతో పాటు పంటకు ఆదాయం రావడానికి ఎక్కువ కాలం పడుతుందని, అంతర్జాతీయ క్రూడ్ పామ్ ఆయిల్, ఎడిబుల్ ఆయిల్ ధరల్లో హెచ్చుతగ్గులు రైతుల ఆదాయంపై ప్రభావం చూపుతున్నాయని మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ దేశంలో ప్రముఖ ఆయిల్‌పామ్ సాగు రాష్ట్రంగా ఉండగా, తెలంగాణలోనూ జాతీయ ఎడిబుల్ ఆయిల్స్ మిషన్–ఆయిల్‌పామ్ (NMEO-OP) కింద సాగు విస్తీర్ణం వేగంగా పెరుగుతోందని పేర్కొన్నారు.రూ.25 వేల కనీస హామీ ధరతో పాటు సాగు వ్యయానికి అనుసంధానమైన కాలానుగుణ సవరణ విధానం అమలైతే రైతులకు స్థిరమైన, గిట్టుబాటు ఆదాయం లభించడంతో పాటు అంతర్జాతీయ ధరల ఒడిదుడుకుల నుంచి రక్షణ లభిస్తుందని, దేశంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు రైతుల్లో విశ్వాసం పెరుగు తుందని మంత్రి తెలిపారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర ఆయిల్‌పామ్ సాగు రాష్ట్రాల సమన్వయంతో కేంద్రంపై ఒత్తిడి తేవాలని చంద్రబాబును కోరారు.

### భద్రాచలం–ఏలూరు రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలి

తెలంగాణలోని భద్రాచలం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు వరకు చింతలపూడి, దమ్మపేట మీదుగా వెళ్లే రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించి, మంజూరు చేసేలా కేంద్ర రహదారులు–రవాణా శాఖపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఒత్తిడి తేవాలని మంత్రి తుమ్మల ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరారు.సుమారు 160–165 కిలోమీటర్ల పొడవు కలిగిన ఈ అంతర్రాష్ట్ర రహదారి మార్గం ప్రధానంగా మారుమూల, గిరిజన ప్రాంతాల గుండా సాగుతుందని, మార్కెట్లు, వైద్యం, విద్య, ఉపాధి అవకాశాలకు మెరుగైన ప్రాప్యత కల్పిస్తుందని తెలిపారు. ఈ రహదారిలో గణ నీయమైన భాగం ఆంధ్రప్రదేశ్‌లో ఉండటంతో ఆ రాష్ట్రానికి కూడా ప్రత్యక్ష ప్రయోజనం కలుగు తుందని పేర్కొన్నారు.భద్రాచలం వద్ద NH-30ను, ఏలూరు వద్ద NH-16ను అనుసంధానించే కీలక మార్గంగా ఈ రహదారి ఉపయోగపడుతుందని...రవాణా, ప్రాంతీయ కనెక్టివిటీ మరింత బలోపేతం అవుతుందని మంత్రి వివరించారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకం..

- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..

**కూకట్ పల్లి ఆగస్టు 20 వెలుతురు:**



భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి ఆహ్వానం మేరకు రాజీవ్ సర్కిల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌తో కలిసి సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేపీహెచ్‌బీ బస్‌స్టాండ్‌లో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో సత్యం శ్రీరంగం పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ "దేశానికి సమాచార, సాంకేతిక విజ్ఞానాన్ని పరిచయం చేసిన నవభారత రూపశిల్పి రాజీవ్ గాంధీ" అని కొనియాడారు. కేవలం 40 సంవత్సరాల వయస్సులోనే భారతదేశ అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రాజీవ్ గాంధీ, దేశ ప్రగతి, ఆధునిక భారత నిర్మాణానికి అనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, టెలికాం, ఐటీ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు పునాదులు వేయడం వంటి నిర్ణయాలు దేశ భవిష్యత్తుపై ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. సాంకేతిక రంగంలో ఆయన తీసుకొచ్చిన మార్పుల ఫలితంగానే నేడు భారత్ ప్రపంచ స్థాయిలో ఐటీ రంగంలో కీలక శక్తిగా ఎదిగిందని పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సత్యం శ్రీరంగం అన్నారు. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని ప్రజాసేవ వైపు అడుగులు వేయడానికి ఆయన ఆలోచనలు, ఆశయాలు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. దేశంలో శాంతి, ప్రజాస్వామ్య విలువలు, ఆధునికతను బలోపేతం చేసేందుకు రాజీవ్ గాంధీ చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. దేశ ప్రగతి, ఆధునిక భారత నిర్మాణం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి కాంగ్రెస్ శ్రేణులకు, యువతకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవ రావు, ఏ బ్లాక్ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, గాలి బాలాజీ, దేశాల్, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు రాజేష్ శంకర్ గౌడ్, మస్తాన్ రెడ్డి, కలికోట శంకర్, కిలారు శ్రీనివాసబాబు, కొండల్ రెడ్డి, మేకల మైకల్, ఏఎంసీ డైరెక్టర్ ఫణికుమార్, సాయిబాబు చౌదరి, కృష్ణ రాజ్‌పుత్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, రజిత, స్వరూప గౌడ్, బచ్చు మల్లి, రామారావు, సరోజ, సుజాత, అరవింద, ప్రణీత, పిడికిటి గోపాల్ చౌదరి, నితీష్ గౌడ్, కల్పన, పవన్, జిబిన్ తదితర మహిళా కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ దేవాలయ అధ్యక్షుడు గుండడి రవికుమార్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి ఆగస్టు 20 వెలుతురు:**

వివేకానందనగర్ రామకృష్ణ వీధిలోని శ్రీ పెద్దమ్మ దేవాలయ అధ్యక్షుడు గుండడి రవికుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, నీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ ను శాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రవికుమార్ మిత్రమండలి సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రవికుమార్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరితో కలిసి మెలిసి ఉండాలని కోరారు. రవికుమార్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.



రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్ రెడ్డి కూడా గుండడి రవికుమార్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు ఎల్లప్పుడూ మంచి ఆరోగ్యం, ఆనందం, విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రవికుమార్ మిత్రమండలి సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### 51వ సంవత్సరంలోకి కూకట్‌పల్లి

# వినాయక భక్త బృందం – 2026 ఉత్సవ కమిటీ ఏర్పాటు

**కూకట్ పల్లి, ఆగస్టు 20 వెలుతురు:**

గత ఐదు దశాబ్దాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ భక్తుల ఆదరణ పొందుతున్న కూకట్‌పల్లి వినాయక భక్త బృందం, 2026 సంవత్సర ఉత్సవాల నిర్వహణకు నూతన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో ఉత్సవాలను మరింత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. కూకట్‌పల్లి వినాయక భక్త బృందం 2026 సమావేశం కమిటీ చైర్మన్ నాయినేని సూర్యప్రకాశ్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు ఉత్సవాల నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. గత 50 సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది 51వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో ప్రత్యేక కార్యక్రమాలతో భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో 2026 గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా చౌదరి నర్సింగరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన నాయకత్వంలో ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ నాయినేని సూర్యప్రకాశ్ రావు మాట్లాడుతూ, 51వ వార్షికోత్సవాలను గత సంవత్సరాల కంటే మరింత ఘనంగా నిర్వహించేందుకు ప్రతి సభ్యుడు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తుల భద్రత, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. భక్తి, ప్రశాంతత, సామాజిక బాధ్యతల సమన్వయంతో ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

**నూతన కమిటీ సభ్యులు**

అధ్యక్షుడిగా చౌదరి నర్సింగరావు, ఉపాధ్యక్షులుఏ. వెంకటస్వామి, ఆర్. రంగారావు, సీహెచ్. నర్సింగరావు, జి.వెంకట్రావు (పూనా), బి. వెంగళరావు, ఎం. ప్రకాశ్‌రావు, ప్రధాన కార్యదర్శులు జి. పాపారావు, బి. రామారావు, సీహెచ్. శ్రీనివాస్ గౌడ్, అనంత నాగరాజు, కోశాధికారులు నాయినేని పద్మారావు, ఆర్షనపల్లి సూర్యారావు, కార్యదర్శులు, కృష్ణప్రియ, చక్రవర్తి, శంకర్ రెడ్డి, పసుమల దుర్గారావు, డి. నర్సింగరావు, ఈరంటి సాయికుమార్, వై. మల్లేష్, భాస్కర్ గౌడ్, నర్సింగరావు, ఎం. సంతోష్,కన్వీనర్ చౌదరి సూర్యారావు, సలహాదారులు, ఏ. జలంధర్ రావు, ఎం. కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, వై. పద్మయ్య, కార్యవర్గ సభ్యులు, బైలూరి ఉదయ్ కుమార్, మంజునాథ్, ఫణీంద్ర శర్మ, శేఖర్, రమణారెడ్డి, ఇమ్రాన్, సాయి సూర్య, రవి, దేవయ్య, శ్రీనివాస్‌లుగా నియమితులయ్యారు. సమావేశం ముగింపులో గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు స్థానిక ప్రజలు, భక్తులు, దాతలు, యువత సహకరించాలని కూకట్ పల్లి వినాయక భక్త బృందం విజ్ఞప్తి చేసింది. ఈసారి ఉత్సవాలను ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు వేదికగా నిలపాలని కమిటీ సంకల్పం వ్యక్తం చేసింది.

# జన్వాడ ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ

- రూ.5 కోట్లతో నూతన భవనం

**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 20 :**

సరిపడా తరగతి గదులు, వాష్‌రూమ్‌లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మహర్దశ వచ్చింది. సుమారు రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.మండల పరిధిలోని జన్వాడ గ్రామంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక చొరవతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులతో ఈ భవనాన్ని నిర్మించారు. 16 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన నూతన భవనంలో 20 తరగతి గదులు, 6 వాష్‌రూమ్‌లు, సుమారు 650 మంది విద్యార్థులకు సరిపడా వసతులు కల్పించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఆధునిక మౌలిక వసతులతో భవనాన్ని నిర్మించడంతో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందుబాటులోకి వచ్చింది. గతంలో గదులు, వాష్‌రూమ్‌ల కొరతతో ఎదురైన ఇబ్బందులు ఇక తొలగనున్నాయి.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నూతన భవనంతో జన్వాడ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం లభించనుందని పేర్కొన్నారు. నూతన పాఠశాల భవనం నిర్మాణానికి కృషి చేసిన కేటీఆర్‌కు



స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఆరుట్ల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప మంకాలమ్మ బోనాలు ఉత్సవాలు

- బీరప్పకు మంకాలమ్మకు ప్రత్యేక పూజలు చేసిన కురుమ సంఘం పెద్దలు

**మంచాల వెలుతురు ఆగస్టు 20:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కురుమ సంఘం అధ్యక్షుడు మార బీరప్ప అరిగేకృష్ణయ్యకురుమ సంఘం పెద్దలు బీరప్పదేవాలయ కమిటీసభ్యులు కురుమ సంఘం యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బీరప్ప మంకాలమ్మ బోనాల ఉత్సవాలు పోత రాజుల నృత్యాలతో శివ సత్తుల ఆటలతో ఒగ్గు కళాకారుల విన్యాసాలతో డిల్లం బల్లెం డప్పు చప్పులతో బాణాసంచాలు పేల్చి అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈబోనాలఉత్సవాల్లో మహిళలు పెద్దఎత్తున బోనంనెత్తిన ఎత్తుకొని ఊరేగింపుగా బయలు దేరి ఆరుట్ల నడిబొడ్డునఉ న్న బొడ్రాయి వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రదక్షణాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం బీరప్ప స్వామిదేవాలయంలో మాంకళమ్మ దేవాల యంలో బోనాలు



సమర్పించి కురుమ సంఘం పెద్దలు ప్రత్యేక పూజలు చేశారు ఈకార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు యువకులు మహిళలు పెద్దఎత్తున పాల్గొని బోనాల ఉత్సవాలు విజయవంతం చేశారు.

# గండిపేట్ చెరువులో యథేచ్ఛగా మట్టితవ్వకాలు

- శిఖం భూములు కబ్జా అవుతున్నా పట్టించుకోని అధికారులు

**శంకర్పల్లి, వెలుతురు ఆగస్టు 20 :**

మండల పరిధిలోని జనవాడ రెవెన్యూ పరిధిలోని గండి పేట చెరువులో యథేచ్ఛగా అక్రమార్కులు మట్టిని తవ్వుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీ యమని స్థానికులు పేర్కొంటున్నారు. జన వాడ గ్రామ పరిధిలో 10 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 15 అడుగుల లోతులో మట్టిని తవ్వి ఆ మట్టిని కొందరు అక్రమార్కులు తమ భూములు చదును చేసుకోవడానికి వాడుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ తతంగమంతా జరుగుతుంటే అధికారులు నిద్రపోతున్నారా అని ప్రజలు ప్రశ్ని స్తున్నారు. నగరానికి తాగునీటిని ఇచ్చే గండి పేట్ జలశయానికి సంబంధించిన భూములు కూడా కబ్జా కోరల్లోకి పోతే మానవుల మను గడకు ముప్పు వాటిల్లుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఉస్మాన్సాగర్ నగరానికి ప్రధాన నీటి వనరు అలాంటి చోటనే అక్రమార్కులు మట్టిని తవ్వి తరలిస్తుంటే ఇరి గేషన్ అధికారులు నిద్రమత్తులో ఉన్నారా అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. చెరువులో మట్టిని తవ్వడానికి అనుమతులిచ్చే అవకాశమే లేదు. మరి ఎవరిని చూసుకుని అక్రమార్కులు ఇంతలా బరి తెగిస్తున్నారని, వారి వెనక ఉన్నది ఎవరు? అని ప్రశ్నలు లేవ నెత్తుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం ఓ బడా నేత వెనక ఉండి ఇదంతా నడిపిస్తున్నారనే వాదనలు గట్టిగా వినిపిస్తున్నాయి. గంటి పేట కంచెను తొలగించి మరి మట్టి తవ్వకాలు జరపడంతో అధికారులు గదులకే పరితమై నట్లు తెలుస్తున్నది. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి మట్టిని తరలిస్తున్న వారిపై చట్టప రమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాగా శిఖం



భూములు కబ్జాకు గురవుతున్నాయని వాటిని కాపాడా ల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.



# ట్రాస్మా ఆధ్వర్యంలో పాఠశాల బంద్ కు సహకరించండి

**మేడ్చల్ జిల్లా వెలుతురు ఆగస్టు 20:**

నల్గొండ జిల్లాలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ సోదరి రూపారెడ్డి హత్యను ట్రస్మా ఖండిస్తున్నది. ఇందుకు నిరసనగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాల బంద్ పాటిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, ప్రధా న కార్యదర్శి అనిల్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డిలు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. అన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పాఠశాలలను మూసివేసి మద్దతు తెలపాలని కోరారు. ఇలాంటి అమానవీయ సంఘటనలు భవిష్యత్తులో జరగకూడదని ఆశించాలన్నారు. సభ్య సమాజం సిగ్గు పడే ఇలాంటి సంఘటనలు జరుగకుండా అందరూ సమిష్టి బాధ్యత స్వీకరించవలసిందేనాన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు తమ పిల్లలు మాదక ద్రవ్యాలకు లోను కాకుండా, ఇతర విషయాల్లో ప్రవర్తనా బాధ్యత పాఠశాలపై నెట్టి వేయకుండా తామే బాధ్యత వహించాలి వారు విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో అవగాహన కల్గించగల్గుతాం కానీ తల్లిదండ్రులు కూడా అంతే బాధ్యత తీసుకోవాలన్నారు. పిల్లలు చెడు మార్గంలో వెళితే మందలించే హక్కు ఉపాధ్యాయుడికి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కానీ నేటి సమాజంలో పరిస్థితులు ఉండడ మే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఉపాధ్యాయుడు ఏమాత్రం మందలించిన, దండించినా తల్లి దండ్రులు వెంటనే ఉపాధ్యాయుల పట్ల అమాను షంగా ప్రవర్తించిన సంఘటనలు కోకలోలు ఉన్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపా ధ్యాయుల పట్ల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతిని ధులు, సంఘాలు పేరుతో ఉపా ధ్యా యుల పట్ల అమానుషంగా వ్యవహరించడతోనే పిల్లల కు ఉపాధ్యాయుడు అంటే గౌరవం లే కుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమా జంలో ఉపాధ్యాయునికి గౌరవం పెరిగినప్పుడే ఉత్తమమైన పౌరులుగా పిల్లలు ఎదుగుతారని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘ టన పునరావృతం కాకుండా ఉండాలంటే సమా జంలోని ప్రతి ఒక్కరు ఉపా ధ్యాయుల స్థాయిని పెంచుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. రాష్ట్రం లో గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే విధం గా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# శంకర్పల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

**శంకర్పల్లి, వెలుతురు ఆగస్టు 20 :**

భారతరత్న, దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి 82వ జయంతి వేడుకలను గురువారం శంకర్పల్లి మండల కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. శంకర్పల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి మున్సిపల్, మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా శంకర్పల్లి మున్సిపల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ బొల్లారం వెంకటరెడ్డి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ చేకూర్తి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సాంకేతిక ప్రగతికి, ఆధునీకరణకు రాజీవ్ గాంధీ గారు వేసిన పునాదులను కొనియాడారు. యువతకు ఓటు హక్కు కల్పించడంతో పాటు, పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణ చేసిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని వారు స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధనకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పునరంకితం కావాలని పిలు



పునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, మున్సిపల్ మరియు మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రెడ్డి మరియు భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సలీం పాషా కుటుంబానికి సబితా రెడ్డి పరామర్శ

**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 20 :**

రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండీ సలీం పాషా మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి గురువారం సలీం పాషా నివాసానికి వెళ్లారు. ఆయన మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సలీం పాషాతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆమె భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేశామొల్ల ఆంజనేయులు, శంకర్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు బద్దం శశిధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం. చిన్న నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు మహాలింగాపూర్ మాజీ ఎంపీటీసీ యాదగిరి, పార్టీ నాయ కులు వాసుదేవ్ కన్నా, సుధాకర్ రెడ్డి, లింగారెడ్డి, మహిళా నాయకురాలు శ్రీదేవి పాల్గొని సలీం పాషా కుటుంబానికి ధైర్యం చెప్పారు.



# పి.ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



**నూతనకల్ ఆగస్ట్ 20(వెలుతురు)**

నూతనకల్ లో 2026 –27 విద్యా సంవత్సరానికి ఈరోజు అనగా తేదీ 20 .08.2026 నాటికి నూతనంగా చేరిన విద్యార్థుల సంఖ్య 101 చేరినది .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. రాములు నాయక్ గారు మాట్లాడుతూ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల కృషి వల్లనే ఇంత మంది విద్యార్థులు పాఠశాలలో చేరారని ఇంకా ఎక్కువ మంది చేరే అవకాశం ఉందని అన్నారు .పాఠశాలలో చేర్పించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా బోనాల మహోత్సవం

**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 20:**

శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాలలో బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. అమ్మవారి తాత్కాలిక ఆలయాన్ని ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళాశాల ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించి, విద్యార్థులు మరియు అధ్యాపకులు పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా పోతరాజుల ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొనగా, విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకొని బోనాలతో ప్రత్యేక ఊరేగింపులో పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలు, పోతరాజుల ఆటలతో కళాశాల ప్రాంగణం , పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. కాలేజీ విద్యార్థులంతా ఒక్కటై చేసిన నృత్యాలు పండుగ సంబరాలను రెట్టింపు చేశాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) శ్రీ మన్మధ కుమార్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "బోనాల పండుగ అనేది



ప్రకృతిని, శక్తినీ పూజించే గొప్ప సంప్రదాయం. విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతీ సంప్రదాయాలను, పండుగలను మర్చిపోకుండా కాపాడుకోవడం అభినందనీయం" అని కొనియాడారు. విద్యార్థులు చదువుల్లో రాణిస్తూనే, సమాజంలో క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలని, పండుగల వేళ యువత ఎటువంటి అల్లర్లకు తావివ్వకుండా శాంతిభద్రతలకు సహకరించాలని సూచిం చారు పండుగ కార్యక్రమాలను ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించిన కళాశాల యాజ మాన్యాన్ని అభినందించారు. కళాశాల కరెస్పాండెంట్ శ్రీ భీమిడి సుభాష్ రెడ్డి మాట్లాడు తూ.. "శ్రీ గాయత్రి కాలేజీ కేవలం పుస్తకాల్లోని చదువుకే పరిమితం కాకుండా, విద్యార్థులలో నైతిక విలువలను, సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంచేందుకు నిరంతరం కృషి చేస్తుంది. అందులో భాగమే ఈ బోనాల ఉత్సవం. ఆధునిక కాలంలో పాశ్చాత్య సంస్కృతి వైపు మొగ్గు చూపుతున్న యువతకు మన పండుగల విశిష్టతను తెలియజెప్పడానికే ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేశాం" అని తెలిపారు. కళాశాల చైర్మన్ శ్రీ బండారు మయూరి రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ లో బోనాలు ప్రత్యేకమైన వని మన కళాశాలలో జరుపుకోవడం నాకు ఆనందాన్ని ఇచ్చిందని పండగ కార్యక్రమాలను ప్రశాంతంగా క్రమశిక్షణతో నిర్వహించిన కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బోనాల మహోత్సవంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దయాకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు , కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థినులు మరియు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కొత్తూరి నర్సమ్మ కుటుంబాన్ని పరామర్శించిన నడింపల్లి నరేష్ యాదవ్

**నార్కట్ పల్లి వెలుతురు ఆగస్టు 20:**

నార్కెట్‌పల్లి పట్టణానికి చెందిన కొత్తూరి నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న నార్కెట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ 9వ వార్డు సభ్యులు నడింపల్లి నరేష్ యాదవ్ నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మెతరి లింగాల వేణుగోపాల్, భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి నాగరాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు. లింగాల ముత్తయ్య, 6వ వార్డు సభ్యులు బకరం జనార్దన్, TDP సీనియర్ నాయకులు లింగాల యాదయ్య, యూత్ నాయకులు బద్దుల వెంకటేష్ యాదవ్, లింగాల దేవేందర్, జెట్టి వెంకట్ యాదవ్, పందుల రాకేష్, కొత్తూరు నవీన్, బొడ చింటూ, కొత్తూరు



యాదయ్య, చందు సాయి తేజ పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలు లో దివ్యాంగులు చట్టం అమలు చేయాలి

- **డిజిపి నీ కోరిన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర కమిటీ**

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 20:**

దివ్యాంగుల చట్టం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిన ఇంతవరకు దివ్యాంగుల కోసం ఏర్పడిన చట్టం చట్ట రూపంలో దాల్చకపోవడంతో చట్టం అమలుకై హైదరాబాదులో డిజిపి కార్యాలయంలో డీజీపీని కలిసి దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై. దివ్యాంగుల్లో కూడా డ్రెస్ కోడ్ ఉద్యోగాల అమలుకై డిజిపి తో సమావేశం అయిన దివ్యాంగుల ఫోరం 2016 చట్టం పుస్తకం ఇచ్చి పోలీస్ శాఖలో అవగాహన సదస్సులు ప్రతి జిల్లా కేంద్రంలో అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయాలని. ప్రతి పోలీస్ కార్యాలయంలో దివ్యాంగుల హక్కుల చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలని పోలీస్ స్టేషన్లో ర్యాంపులు కూడా ఏర్పాటు చేయాలని డిజిపి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది చట్టంపై పుస్తకంలో పొందుపరిచిన విషయాలను డీసీపీ గారికి వివరించడం జరిగింది ప్రతి జిల్లాలో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ దివ్యాంగ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉంటారని అధ్యక్షుడిగా కలెక్టర్ ఉంటారని సభ్యులుగా వివిధ శాఖల నుంచి ఉంటారని కమిటీలో కొంతమంది దివ్యాంగులు కూడా పనిచేస్తారని డిజిపి కి వివరించడం జరిగింది. రాష్ట్రంలో డిజిపిగా మాకు మీరు ఉపాధ్యక్షుడిగా మంత్రి అధ్యక్షునిగా ఉంటారని. అందువలన దివ్యాంగులకు ప్రత్యేక సమయం ఇచ్చి వారితో నెలకు ఒకసారి సమావేశం కావాలని కోరడం జరిగింది డిజిపి సానుకూలంగా స్పందిస్తూ దివ్యాంగుల హక్కులను చట్టాన్ని పోలీస్ శాఖల దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ను అమలు చేస్తామని హామీ ఇచ్చారని దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్ వివరించారు చట్టంలో పొందుపరిచిన నాలుగు శాతం రిజర్వేషన్ దివ్యాంగులకు కేటాయించాలని చట్టబద్ధమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, దివ్యాంగులపై వివక్ష, అవమానం, వేధింపులు, హింసను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతూ విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర డీజీపీకి వినతిపత్రం సమర్పించింది. దివ్యాంగుల హక్కుల చట్టం–2016 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో బెంచ్‌మార్క్ దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఫోరం డిమాండ్ చేసింది. పోలీస్ శాఖలో దివ్యాంగులకు అనుకూలమైన పరిపాలనా, సాంకేతిక, కార్యాలయ పోస్టులను గుర్తించి, ఇప్పటికే ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీలను ప్రత్యేక నియామక ప్రక్రియ ద్వారా భర్తీ చేయాలని కోరింది.అలాగే రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో దివ్యాంగుల హక్కుల చట్టం–2016లోని సెక్షన్లు 89, 91, 92పై అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసింది. దివ్యాంగులపై జరిగే దౌర్జన్యాలు, అవమానాలు, దాడులు, వేధింపులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది.దివ్యాంగులు పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదు చేసేందుకు వచ్చి



నప్పుడు వారి వైకల్యానికి అనుగుణంగా సహాయం అందించేలా పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఫోరం సూచించింది. అవసరమైన చోట సైన్ లాంగ్వేజ్ ఇంటర్‌ప్రెటర్, సహాయక వ్యక్తి, అందుబాటులో ఉండే ఫిర్యాదు విధానం వంటి సౌకర్యాలు కల్పించాలని కోరింది.రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బందికి "దివ్యాంగుల హక్కులు–పోలీసుల బాధ్యతలు" అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని, దివ్యాంగులకు రక్షణ, గౌరవం, సమానత్వం, ఉపాధి అవకాశాలు కల్పించడంలో తెలంగాణ పోలీస్ శాఖ దేశానికి ఆదర్శంగా నిలవాలి" అని ఫోరం రాష్ట్ర కమిటీ డీజీపీని కోరింది. ఇట్టి కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్ విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల ఫోరం ఉపాధ్యక్షులు కుర్షిద్ మియా మహిళా అధ్యక్షురాలు ధనమ్మ .రాష్ట్ర సహాయ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి సభ్యుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో విద్యుత్ సమస్యకు పరిష్కారం

- **నూతన డీటీఆర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు.**

**మోత్కూర్, ఆగష్టు 20,వెలుతురు :**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు గాంధీనగర్‌లో తరచూ ఏర్పడుతున్న విద్యుత్ హెచ్చుతగ్గుల సమస్యను కౌన్సిలర్ పరిష్కరించారు . విద్యుత్ హెచ్చుతగ్గుల కారణంగా మోటార్లు, టీవీలు, ఫ్యాన్లు విద్యుత్ పరికరాలు దెబ్బతింటున్నాయని స్థానికులు కౌన్సిలర్ శ్రీ మెంట రమణ నగేష్ కు ఫిర్యాదు చేయగా స్పందించిన కౌన్సిలర్ రమణ నగేష్ చైర్ పర్సన్ తో , విద్యుత్ శాఖ అధికారులు తో ఉన్నతాధికారులతో మాట్లాడి గాంధీనగర్‌లో నూతన డీటీఆర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించి



ప్రారంభించారు. దీంతో గాంధీనగర్ వాసులకు విద్యుత్ హెచ్చుతగ్గుల సమస్య నుంచి ఉపశమనం కలగనుంది. సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన ప్రజాప్రతినిధులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య , వైస్ చైర్మన్ వెంకన్న, 11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కూరెళ్ల శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మందుల సురేష్, గడ్డం సోమనర్సయ్య, గనగాని నరసింహ , రాములు, , అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్యా సామర్థ్యాల మెరుగుదలకు ప్రత్యేక శ్రద్ధ

- **గుండాల కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాధికారి అగ్గి రాములు పిలుపు**

**గుండాల, ఆగస్టు 20 (వెలుతురు):**

గుండాల మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్ గుండాల పాఠశాలలో బుధవారం కాంప్లెక్స్ స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి అగ్గి రాములు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు, విద్యార్థుల ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞాన సామర్థ్యాలను మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థుల ప్రాథమిక విద్యా సామర్థ్యాలు మెరుగుపడాలంటే ఉపాధ్యాయులు తరగతి గదుల్లో బోధన–అభ్యసన సామగ్రిని వినియోగిస్తూ ఆసక్తికరమైన బోధన నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక విద్యా సామర్థ్యాల సహాయక బృందం నోడల్ అధికారి రవి కిరణ్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు బోధన–అభ్యసన సామగ్రి, పాఠ్య ప్రణాళికలను సమర్థవంతంగా వినియోగిస్తూ విద్యార్థుల అభ్యసనాన్ని మెరుగుపరచాలని సూచించారు. సహాయక బృందం ఉపాధ్యాయులకు విద్యాపరమైన సహకారం అందించేందుకు, బోధనలో మెళకువలను తెలియజేసేందుకు పనిచేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులకు విద్యాపరంగా అవసరమైన సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల ప్రాథ



మిక విద్యా సామర్థ్యాల అనుసంధానం, ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్థుల పనిపుస్తకాల పరిశీలన, ప్రతి ఉపాధ్యాయుడి 45 నిమిషాల బోధన పరిశీలన, విద్యార్థులకు అక్కడికక్కడే సామర్థ్యాల అంచనా నిర్వహించనున్నట్లు సహాయక బృందం వెల్లడించింది. కార్యక్రమంలో సహాయక బృందం సభ్యులు వనం వెంకటేశ్వర్లు, సత్తి రెడ్డి, ఆర్‌పీ జంపాల రాజు, సీఆర్‌పీ దేవనబోయిన లింగయ్యతో పాటు కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టుల నిధుల సాధనకై సీపీఎం పాదయాత్ర

- **ఆగస్టు 31న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి: మద్దెపురం రాజు.**

**గుండాల, ఆగస్టు 20 (వెలుతురు):**

యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు తక్షణమే నిధులు విడుదల చేసి, పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 29, 30 తేదీల్లో నిర్వహించనున్న పాదయాత్రను, ఆగస్టు 31న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు పిలుపునిచ్చారు.గురువారం గుండాల మండల కేంద్రంలోని చౌరస్తాలో రైతులతో కలిసి సీపీఎం నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి దశాబ్ద కాలం పూర్తవుతున్నప్పటికీ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు ఆశించిన స్థాయిలో పురోగతి సాధించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గుండాల మండలంలో వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, వేలాది మంది చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా మండల రైతాంగానికి సాగునీరు అందించడంలో కీలకమైన నవాబుపేట రిజర్వాయర్, కాలువ నిర్మాణ పనులు, భూసేకరణ, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు వంటి అంశాలను పూర్తి చేసి నీటిని అందించడంలో గత 23 సంవత్సరాలుగా వరుస ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి పనులను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సాగునీటి సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో చేపడుతున్న పాదయాత్రలో



రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఆగస్టు 31న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బత్తిని బిక్షం, ఎండీ ఖలీల్, రైతులు ముత్యం యాదయ్య, రామ్మల్లు, నరాముల ఎల్లయ్య, రాములు, సిద్ధారెడ్డి పాల్గొన్నారు.

## బూడిద ధనలక్ష్మి శ్రీహరి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా విద్యార్థులకు సేవా కార్యక్రమం

**నార్కట్ పల్లి వెలుతురు ఆగస్టు 20:**

ప్రముఖ సైబర్ మహిళా పోలీస్ ఉన్నతాధికారి, నేస్తం సంస్థ గౌరవ సలహాదారులు బూడిద ధనలక్ష్మి శ్రీహరి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా నార్కట్‌పల్లి బ్రాంచ్, నల్గొండలోని MJP BC గురుకుల కనగల్ పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ డా. టీజీ లింగం పాఠశాలకు 4 ప్లాస్టిక్ కుర్చీలు అందజేశారు. అలాగే 550 మంది విద్యార్థులకు బిస్కెట్ స్నాక్స్ అందించి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 5వ తరగతి ఇన్‌చార్జి వి. సైదమ్మ, పీడీ నాగు నాయక్, హెచ్ఎస్ సురేష్,



అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలేపల్లి స్వామి మృతి నివాళులర్పించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 20:**

సుంకిశాల ఇంద్రపాలనగరం గ్రామ ఉపసర్పంచ్ నల్ల జయసుధ తండ్రి పోలేపల్లి స్వామి గుండెపోటు అకాల మరణం చెందడం తో వారి కుటుంబసభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన తెలంగాణా రాష్ట్ర సర్పంచుల ఫోరం జేఏసీ కార్యదర్శి సర్పంచ్ గర్దాస్ విక్రమ్ వార్డ్ సభ్యులు వరికుప్పల స్వామి, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్, ఈర్లపల్లి మల్లయ్య, పాలసంఘము చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ గర్దాస్ వెంకటేష్, నక్క వెంకటేష్, కొమ్మగోని సంజీవ, కాటేపల్లి మహేష్,మేకల నరేందర్, బొల్ల మత్స్యగిరి,



గోగికార్ రాజ్ కుమార్, గర్దాస్ సాయి, గర్దాస్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గర్దాస్ రాములమ్మ మృతునికి నివాళులర్పించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 20:**

గ్రామం ఇంద్రపాలనగరం అకాల మరణం చెందిన గర్దాస్ రాములమ్మ మృతుదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన తెలంగాణా రాష్ట్ర సర్పంచుల ఫోరం జేఏసీ కార్యదర్శి గర్దాస్ విక్రమ్ వార్డ్ సభ్యులు వరికుప్పల స్వామి, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్, ఈర్లపల్లి మల్లయ్య, మందడి శ్రీధర్ రెడ్డి, పాలసంఘము చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం, పాలసంఘము డైరెక్టర్ రాజన్నగారి అలివేలు మురళి,మాజీ ఏఎంసి డైరెక్టర్ గర్దాస్ కరుణాకర్,మాజీ ఉపసర్పంచ్ గర్దాస్ వెంకటేష్,మాజీ 6వ వార్డ్ సభ్యులు గర్దాస్ వెంకటేష్, నక్క వెంకటేష్, జిట్టబోయిన వెంకటేష్, గోళ్లపల్లి యాదయ్య, కొమ్మగోని సంజీవ, గర్దాస్ మల్లేశం, బొల్ల నర్సింహా, పగుడాల వెంకటేష్, మల్లెబోయిన




గణేష్, బొల్ల మత్స్యగిరి, నీరుడు వెంకటేష్, మాధం నాగేష్, కాటేపల్లి మహేష్, గోగికార్ రాజకుమార్, గర్దాస్ సాయి, పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతం, ఎఫ్ఎల్ఎన్ కాంపిటెన్సీ మెరుగుపరచాలి

- **ఎం. ఈ.ఓ.**
- **తంగెళ్ళపల్లి సత్యనారాయణ.**

**మోత్కూర్, ఆగష్టు 20,వెలుతురు :**

మోత్కూర్ మండలం దాచారం గ్రామంలో బుధవారం నాడు జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో కాంప్లెక్స్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎం. ఈ.ఓ.తంగెళ్ళపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగుపరచాలని, పాఠశాలల్లో ఎఫ్ ఎల్ ఎన్ కాంపిటెన్సీ ని పెంపొందించాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు పగుళ్ళ వెంకటేషం మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ కాంపిటెన్సీలో విద్యార్థుల ప్రగతి మెరుగుగా ఉండాలంటే ఉపాధ్యాయులు తరగతి గదుల్లో టి ఎల్ ఎం ను ఉపయోగించి ఆసక్తికరంగా బోధన నిర్వహించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో ఎఫ్ ఎల్ ఎన్ సపోర్టింగ్ టీం నోడల్ అధికారి రవి కిరణ్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు టి ఎల్ ఎం , పాఠ్య ప్రణాళికలను ఉపయోగిస్తూ విద్యా ర్థుల అభ్యసనాన్ని మెరుగుపరచాలని సూచిం చారు. సపోర్టింగ్ టీం ఉపాధ్యాయులకు అకాడమిక్ సపోర్ట్ అందించడానికి, బోధనలో మెలకువలు తెలియజేయడానికి ఉందని, ఉపాధ్యాయులకు అకాడమిక్ పరంగా ఎలాంటి సహాయం కావాలన్నా అందుబాటులో ఉంటా మ ని హామీ ఇచ్చారు. సపోర్టింగ్ బృందం FLN అలైన్మెంట్, ఉపాధ్యాయుల బోధనా విధానం,



విద్యార్థుల వర్క్ బుక్కులు, ప్రతి ఉపాధ్యాయునికి 45 నిమిషాల బోధన పరిశీలన మరియు విద్యార్థులకు స్పాట్ అసెస్మెంట్ నిర్వహిస్తామని తెలియజేశారు. సమావేశంలో సభ్యులు వనం వెంకటేశ్వర్లు , సత్తి రెడ్డి కాంప్లెక్స్ పరిధి రిసోర్సు పర్సన్ వీరవెల్లి ప్రవీణ్ కుమార్, CRP యాదయ్య అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం కరీంనగర్‌లో కదం తొక్కిన విద్యార్థులు..

- బీజేవైఎం ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు విద్యార్థులతో భారీ 'స్టూడెంట్ మార్చ్'..
- కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణలో అన్ని రంగాలను నిర్వీర్యం చేసింది..! విద్యారంగాన్ని భ్రష్టు పట్టించింది...!?
- 12 వేల కోట్లు బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతోచెలగాటమాడుతుంది.
- బ్రిటిష్ వాళ్ళు స్థాపించిన కాంగ్రెస్ పార్టీకి దేశం పట్ల, వందేమాతరం పట్ల గౌరవం లేదు..
- పోలీసులు ప్రభుత్వానికి గులాములుగా మారకండి..
- ఫీజుల బకాయి .. బిజెపి లడాయి ప్రోగ్రామ్స్ సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ వద్ద బిజెపి స్టేట్ చీఫ్ రామచందర్రావు వ్యాఖ్యలు...
- కరీంనగర్ కలెక్టరేట్ వద్ద ఫీజుల బకాయి .. బిజెపి లడాయి ప్రోగ్రామ్స్ సందర్భంగా బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్రావు వ్యాఖ్యలు

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 20:**

ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం కరీంనగర్ కళాశాల విద్యార్థులు బీజేవైఎం ఆధ్వర్యంలో కదం తొక్కారు. కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు బీజేవైఎం నాయకులు, వందలాది మంది కళాశాల విద్యార్థులతో కలిసి భారీ ఎత్తున 'స్టూడెంట్ మార్చ్' నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద చేపట్టిన ఫీజుల బకాయి ... బిజెపి లడాయి ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులో జరుగుతున్న తీవ్ర తాత్సారంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువ డిక్లరేషన్ ను అటకెక్కించి, యువతను తీవ్రంగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ , ఈబీసీ వర్గాల విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, బకాయిలు సుమారు రూ. 12,000 కోట్ల చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతోచెలగాటమాడుతుందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా బకాయిలు విడుదల కాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని, దీనివల్ల లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలు కోల్పోయి తీవ్ర గోస పడుతున్నారని తెలిపారు. "విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది ప్రభుత్వం ఇస్తున్న భిక్ష కాదు.. అది విద్యార్థుల హక్కు" అని స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయని, ముఖ్యంగా రాష్ట్రంలో విద్యా రంగాన్ని ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని మండిపడ్డారు. పోలీసులు ప్రభుత్వానికి గులాములుగా పనిచేయవద్దని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు,కళాశాల యాజమాన్యాలపై అంక్షలు పెట్టి ఆందోళనలను అడ్డుకోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ. 12,000 కోట్ల బకాయిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని రామచందర్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. బ్రిటిషర్లు స్థాపించిన కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి అధినేతగా వ్యవహరిస్తున్న విదేశీయురాలకు దేశం పట్ల, వందేమాతరం పట్ల గౌరవం ఎప్పటికీ ఉండదని ఘాటుగా విమర్శించారు..అనంతరం బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ స్టూడెంట్




మార్చ్ ప్రోగ్రాంకు సంబంధించిన విషయంలో పోలీసులు అతిగా ప్రవర్తించారని , విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలను నోటీసులతో బెదిరించే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. పోలీసులు ప్రభుత్వానికి తొత్తులా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని , పోలీసులు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించే వరకు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విడిచి పెట్టే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ లు మాట్లాడుతూ రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తు, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన మండిపడ్డారు. అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి నేడు అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ సర్కార్ నట్టేట ముంచిందన్నారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి మాజీ



ఏమ్మెల్యే బొడిగే శోభ,రాష్ట్ర అధికార ప్రతినిధి,డిప్యూటీ మేయర్ యాదగిరి సునిల్ రావు,బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బాస సత్యనారాయణ రావు,కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బొయినిపల్లి ప్రవీణ్ రావు,జిల్లా నాయకులు గుజ్జ శ్రీనివాస్ రావు, బిజేవైయం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి, బిజేవైయం జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్, బిజేవైయం నాయకులు ఎడవెల్లి శశిధర్ రెడ్డి,చిక్కుల కిరణ్,నక్క ప్రమోద్,గుర్రం వెంకటేష్ గౌడ్,రమేష్ యాదవ్,వెంకటసాయి,బద్దం రాహుల్ రెడ్డి,వినయ్,మణిదీప్,నాగరాజు,సందీప్,శ్రీకర్,రాజెందర్, సతీష్ బిజేవైయం నాయకులు కార్పోరేటర్లు, వివిద మోర్చాల జిల్లా అధ్యక్షులు బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# కులవృత్తులే సమాజానికి పునాది

- ఆరేపల్లి లో ఎస్.ఆర్. ప్రైమ్ స్కూల్ విద్యార్థుల క్షేత్ర పర్యటనలో కార్పొరేటర్ బారి అపర్ణ జితేందర్...

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 20:**



"కులవృత్తులే సమాజానికి పునాది" అనే నినాదంతో కరీంనగర్ పట్టణం ఎస్.ఆర్. ప్రైమ్ స్కూల్ (జ్యోతి నగర్) నందలి 7, 8 తరగతుల విద్యార్థులు గురువారం రోజున క్షేత్ర పర్యటనలో భాగంగా ఆరేపల్లి నీ సందర్శించారు. పల్లె వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తూ విద్యార్థులు విజ్ఞానాన్ని సముపార్జించారు. ఆరేపల్లి లోని కుమ్మరివాడను సందర్శించిన విద్యార్థులు, మల్లేశం అనే కుమ్మరి వద్ద నుంచి స్వయంగా కుండలు తయారు చేయడంలో గల వివిధ ప్రక్రియలను దగ్గరుండి పరిశీలించి తెలుసుకున్నారు.అలాగే వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి, రైతుల ద్వారా పాడి పంటలకు సంబంధించిన అమూల్యమైన వ్యవసాయ జ్ఞానాన్ని ఆర్జించారు. పుస్తకాల్లో చదివిన అంశాలను ఇలా పల్లె వాతావరణంలో ప్రత్యక్షంగా చూడటం తమకెంతో ఆహ్లాదాన్ని, సరికొత్త అనుభూతిని కలిగించిందని విద్యార్థులు సంబరపడ్డారు. ఈ క్షేత్ర పర్యటనలో పాల్గొన్న ఆరేపల్లి 1వ డివిజన్ కార్పొరేటర్ బారి అపర్ణ జితేందర్ మాట్లాడుతూ... "కుల వృత్తులే సమాజానికి పునాది" అని, విద్యార్థులు ఇలా ఆరేపల్లిని సందర్శించి సంస్కృతిని తెలుసుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు.పాఠశాల డీజీఎం సచిన్ గారి ప్రోత్సాహంతో, పాఠశాల ఏఓ, కోఆర్డినేటర్ ఉపాధ్యాయుల సమక్షంలో ఈ క్షేత్ర పర్యటన విజయవంతంగా నిర్వహించబడింది. విజయవంతమైన క్షేత్ర పర్యటన పట్ల ఎస్.ఆర్. విద్యాసంస్థల చైర్మన్ వరదా రెడ్డి డైరెక్టర్ సంతోష్ రెడ్డి ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు.



# ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- విద్యార్థుల భవిష్యత్తు కోసం బీజేపీ పోరాటం: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 20:**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫీజుల బకాయి – బీజేపీ లడాయి"కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు గారితో కలిసి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు రూ.12 వేల కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో అనేక మంది విద్యార్థులు తమ విద్యా సర్టిఫికెట్లు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోవైపు కాలేజీ యాజమాన్యాలకు ఫీజు బకాయిలు అందకపోవడంతో సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడి, కొన్ని విద్యాసంస్థలు మూసివేత అంచున ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని విమర్శించారు.

### గల్లీ నుంచి అసెంబ్లీ వరకు

విద్యార్థుల సమస్యలపై బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను పూర్తిగా విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. విద్యార్థులకు భరోసా కల్పించడంతో పాటు, ప్రభుత్వం మెడలు వంచేలా బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని అన్నారు.విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆగదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండె గణేష్ , జిల్లా ఇన్‌చార్జ్ శాంత కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు




సంఘ నరేష్, మాజీ ఎమ్మెల్యే శోభక్క, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు తో పాటు కార్పొరేటర్లు, విద్యార్థులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణను నిలిపివేయాలి

- శక్తి పాలసీని రద్దు చేయాలి: ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీ. రాజేష్

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీ. రాజేష్ డిమాండ్ చేశారు. జహీరాబా ద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రంజోల్‌లోని శ్రీ సంగమేశ్వర పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకొస్తున్న 'శక్తి' (SHAKTHI) పాలసీ ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉండే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్య దూరమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.



### ప్రధాన డిమాండ్లు:

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను PPP విధానంలోకి మార్చే ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని, 'శక్తి' పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న అధ్యాపక, ల్యాబ్ సిబ్బంది పోస్టులను భర్తీ చేయడంతో పాటు కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### పెద్ద ఎత్తున ఆందోళనకు హెచ్చరిక:

డిమాండ్లను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టరేట్ ముట్టడితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని రాజేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సందీప్, నాయకులు సాయి గౌడ్, వివేక్, పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూమి నుంచి ఫార్మ్ ల్యాండ్‌కు రహదారి

- హరిత వనం ఫార్మ్ ల్యాండ్‌లో అనుమతులు లేకుండానే స్విమ్మింగ్ పూల్, కాటేజీ

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 20 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం లో దళితులకు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూమి నుంచి ప్రైవేట్ ఫార్మ్ ల్యాండ్‌కు రహదారి ఏర్పాటు చేయడంపై నారాయణఖేడ్ బీఎస్పీ అధ్యక్షులు ఏనుముల తుకారాం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, అధికారుల నిర్లక్ష్యంతోనే ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయని ఆరోపించారు. నాగల్‌గిద్ద మండల పరిధిలోని బీదర్ రహదారి సమీపంలో ఏర్పాటు చేసిన హరిత వనం ఫార్మ్ ల్యాండ్‌కు దళితులకు కేటాయించిన అసైన్డ్ భూమి నుంచి రహదారి ఏర్పాటు చేసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అసైన్డ్ భూమిని రహదారి కోసం వినియోగిస్తుంటే సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అంతేకాకుండా హరిత వనం ఫార్మ్ ల్యాండ్‌లో అనుమతులు లేకుండా స్విమ్మింగ్ పూల్, కాటేజీల నిర్మాణం చేపడుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నిర్మాణాలకు సంబంధించి సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగానే పనులు జరుగుతున్నాయా? అనే విషయాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములు పేద దళితులకు జీవనాధారంగా ఉండాల్సినవని, వాటిని ప్రైవేట్ సంస్థల ప్రయోజనాల కోసం రహదారులుగా మార్చడం ఏమాత్రం సమర్థనీయం కాదని అన్నారు. అసైన్డ్ భూమి నుంచి ఏర్పాటు చేసిన రహదారికి అనుమతులు ఎవరు ఇచ్చారు? ఏ అధికారి పరిశీలించారు? నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ,




పంచాయతీరాజ్, స్థానిక సంస్థలు, సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అసైన్డ్ భూమిని యథాస్థితికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యం చేస్తే ఈ అంశంపై ప్రజల తరపున మరింత గట్టిగా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఎనిమిదేళ్ల న్యాయపోరాటం అనంతరం బీజేపీ నాయకులకు ఊరట

- కేసు కొట్టివేత.. నిందితులను నిర్దోషులుగా ప్రకటించిన న్యాయస్థానం...


**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

ఎనిమిదేళ్ల క్రితం అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బీజేపీ నాయకులపై నమోదైన కేసులో న్యాయం గెలిచిందని బీజేపీ నాయకులు తెలిపారు. 2018 ఫిబ్రవరిలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారనే ఆరోపణలతో హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో CC No.188/2018 కేసు నమోదైంది.ఈ కేసులో మల్లికార్జున్ పాటిల్, అశోక్ పాటిల్, మల్లేష్ గంగ్వార్, సుధీర్ బండారి, డప్పూర్ ప్రశాంత్, వీరేష్, వీరన్న పాటిల్, ఆనందీశ్వర్‌లను నిందితులుగా చేర్చారు. అప్పటి నుంచి దాదాపు ఎనిమిదేళ్ల పాటు నిందితులు న్యాయస్థానాల చుట్టూ తిరుగుతూ న్యాయపోరాటం చేశారు.తాజాగా న్యాయస్థానం కేసులో తమ వాదనలను పరిగణనలోకి తీసుకుని కేసును కొట్టివేసి, నిందితులను నిర్దోషులుగా ప్రకటించిందని బీజేపీ నాయకులు వెల్లడించారు.



న్యాయం ఆలస్యమైనా అంతిమంగా గెలుస్తుందనే నమ్మకం మరింత బలపడిందన్నారు. రాజకీయ కక్షలు, ఒత్తిళ్లు, తప్పుడు కేసులతో ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న నాయకులను భయపెట్టలేరని స్పష్టం చేశారు. కేసును సమర్థవంతంగా వాదించి న్యాయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన న్యాయవాదులు శ్రీనివాస్ కన్నా, విజయ్ కుమార్లకు బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమకు అండగా నిలిచిన కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ తీర్పు తమకు కేవలం కేసులో విజయం మాత్రమే కాకుండా సత్యం, న్యాయం చివరకు గెలుస్తాయనే నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు.

# జహీరాబాద్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



- కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్.. ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ అధ్యక్షుడు కె. నరేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనస్‌తో పాటు నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు.

### రోగులకు పండ్ల పంపిణీ:

జయంతి సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు కాంగ్రెస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ప్రజలకు సేవ చేయడమే కాంగ్రెస్ సంప్రదాయమని నాయకులు పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఆధునిక, ప్రగతిశీల భారత నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ టౌన్ అధ్యక్షుడు కండెం నరసింహులు, కౌన్సిలర్లు, జిల్లా, అసెంబ్లీ నాయకులు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# తపస్ మండల అధ్యక్షులు నాగిరెడ్డి గారికి తపస్ ఘన సన్మానం

**మనోహరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

తపస్ మనోహరాబాద్ మండల అధ్యక్షులు నాగిరెడ్డి గారి పదవి విరమణ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా శాఖ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, జాల సిద్దూ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దుభాషి భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్,రంగారెడ్డి , తపస్ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు దత్తాత్రేయ కులకర్ణి, తూప్రాన్ మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, సంజీవ్, తపస్ మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వరూప రాణి పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ చట్టం, పిఎన్ డిటి యాక్ట్ చట్ట నియమ నిబంధనలు అన్ని ప్రైవేట్ హెల్త్ ఫెసిలిటీస్ తప్పకుండా పాటించాలి

- డా.పుట్ల శ్రీనివాస్,
- జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి, హైదరాబాద్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

గురువారం రోజున అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ &రీసెర్చ్ సెంటర్ ,జూబ్లీ హిల్స్ , హైదరాబాద్ ఆడిటోరియంలో ప్రైవేట్ హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్స్ కు, మేనేజింగ్ డైరెక్టర్ కు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం, పి ఎన్ డి టి చట్టం, సరోగసి చట్టం , హాస్పిటల్ కు ఫైర్ సేఫ్టీ ,బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై , తెలంగాణ క్యాన్సర్ పోర్టల్ పై ఓరియంటేషన్ శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది.

**ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ**

**1. తెలంగాణ క్యాన్సర్ పోర్టల్ నమోదు ప్రక్రియ పై అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల, డయాగ్నొస్టిక్ సెంటర్స్ కు శిక్షణ అందించబడింది అని తప్పకుండా పోర్టల్ నమోదు చేయాలని సూచించారు.**

**2. నోటిఫై చేయబడిన వ్యాధుల నివేదికలపై సమగ్రంగా వివరించడం జరిగింది . నివేదికలు తప్పకుండా పంపియాలని సూచించారు**

**3. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు నియమ నిబంధనలు పాటించాలి అని సూచించారు**

**4. అన్ని అల్ట్రాసౌండ్ కేంద్రాలు, మరియు డయాగ్నొస్టిక్ సెంటర్స్ పిసి అండ్ పిఎన్ డి టి చట్టంలోని నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.**

**5.తెలంగాణ క్యాన్సర్ పోర్టల్ లో నమోదు పక్రియపై ప్రత్యక్ష ప్రదర్శన , నిర్వహించి పోర్టల్ పై అనుమాలను నివృత్తి చేశారు నిర్ధారణ చేయబడిన ప్రతి క్యాన్సర్ రోగిని తెలంగాణ క్యాన్సర్ పోర్టల్ రోగివారిగా నమోదు చేసి నివేదించడం తప్పనిసరి అని తెలియజేశారు.**

**6. రాష్ట్రంలో క్యాన్సర్ నియంత్రణ కార్యక్రమాల పర్యవేక్షణ, ప్రణాళిక అమలు, బలోపేతం కోసం సమగ్ర క్యాన్సర్ డేటా బేస్ నిర్వాహణ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.**

**7. నోటిఫై చేయవలసిన వ్యాధుల నివేదికలపై ఈ సమావేశంలో తెలియజేస్తూ , అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్స్, డయాగ్నొస్టిక్ సెంటర్స్ పరిధిలోని సంబంధిత పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు ప్రతినెల నోటిఫై చేయవలసిన వ్యాధుల నివేదికలను సమర్పించాలని సూచించారు.**

**8. వ్యాధుల వ్యాప్తి (out break) అనుమానం వచ్చిన లేదా నిర్ధారణ అయిన, నెలవారి నివేదిక కోసం వేచి ఉండకుండా వెంటనే ఆరోగ్యశాఖ అధికారులకు సమాచార అందించాలని సూచించారు.**

**7. ప్రతి హెల్త్ ఫెసిలిటీ వ్యాధుల నివేదికల సమర్పణ మరియు జిల్లా ఆరోగ్యశాఖతో సమన్వయం కోసం ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు**

**8. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం అమలును పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని ప్రతి హెల్త్ ఫెసిలిటీ తప్పకుండా పాటించాలని, అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు. సీఈఏ నిబంధన ప్రకారం నిర్వహించవలసిన అన్ని రికార్డులు రిజిస్టర్లు, మరియు పత్రాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.**

**9. హాస్పిటల్స్ లో అగ్నిమాపక భద్రత ప్రమాణాలు, నియంత్రణ చర్యలు, రోగుల భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఫైర్ ఆఫీసర్ రమేష్ వివరించారు .**

**10. బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ పై డా. మహేష్ రాసాల , అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ సమగ్రంగా వివరించారు.**

**10. పిసి & పి ఎన్ డి టిచట్టం అమలును జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, చట్టాన్ని అతిక్రమించిన , నిబంధనలు పాటించకున్నా చట్ట ప్రకారం చర్యలు తప్పవని సూచించారు.**

**11. ఫామ్ -F నిర్వాహణ , ఆన్లైన్ డేటా 100% ఉండేలా ప్రతి హెల్త్ ఫెసిలిటీ చర్యలు తీసుకోవాలని సూచించారు.**

**12. వైద్య , ఆరోగ్యశాఖ అమలు చేస్తున్న రాష్ట్ర జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు.**



**13. హైదరాబాద్ జిల్లాలో ప్రజారోగ్య సేవలను మరింత బలోపేతం చేయడంలో ప్రైవేట్ హెల్త్ ఫెసిలిటీస్ సహకారం ఎంతో అవసరమని జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి కోరారు.**

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా. సాయిబాబా, రిసోర్స్ పర్సన్స్ డా. రవికిరణ్ శర్మ డా. కల్పనా తోరను, అపోలో మెడికల్ ఇన్స్టిట్యూటు మెడికల్ సూపరిటెండెటు డా. అబ్దుల్ వసీం , డా. సాయికుమార్ రెడ్డి అపోలో ఆసుపత్రి మెడికల్ హెడ్ , సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్ ,జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు,వివిధ ప్రైవేట్ హెల్త్ ఫెసిలిటీస్ నుంచి వచ్చిన మెడికల్ డైరెక్టర్లు, మేనేజింగ్ డైరెక్టర్ లు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ పాల్గొన్నారు .



## రాజీవ్ వికాస్ లబ్ధిదారులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- తక్షణమే నిధులు విడుదల చేయాలి
- టి ఎం. ఆర్.పి. ఎస్ నాయకులు బందెల శ్రీను.

**మోత్కూర్, ఆగష్టు20, వెలుతురు :**

రాజీవ్ వికాస్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకుని ఏడాది గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని టి ఎమ్మార్పీఎస్ మోత్కూర్, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు మండలాల ఇంచార్జి బందెల శ్రీను స్థానిక మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తా లో నిరసన తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న వేలాది మంది పేదలు, నిరుద్యోగులు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేక తీవ్ర గందర గోళంలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సాయం అందుతుందని ఆశగా ఎదురుచూస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఎక్కడికి వెళ్లాలో తెలియక తీవ్ర వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. 'ప్రజాపాలన' అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం, పేదల దరఖాస్తులను ఈ విధంగా మూలన పడేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే స్పందించి, 'రాజీవ్ వికాస్' దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని, తక్షణమే నిధులను విడుదల చేసి అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు సంపూర్ణ న్యాయం చేయాలని .బందెల శ్రీను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితుల తరఫున రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో అన్నందాస్ మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కోతిరాంపూర్, చింతకుంటలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

- తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 20:**

కరీంనగర్ నగరంలోని కోతిరాంపూర్ మరియు చింతకుంట ప్రాంతాల్లో బంజారా మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తీజ్ ఉత్సవాలు మహిళల్లో ఐక్యత, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు



దోహదపడతాయని పేర్కొన్నారు.ఉత్సవాల్లో బంజారా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ దుస్తులు ధరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు గారు,బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం గారు,కార్పొరేటర్లు మాసం గణేష్, ఏపీపీ చంద్ర,బండ రమణారెడ్డి ,తోట అనిల్ ,గాజా రమా శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, కర్ర పద్మ అనిల్, దేవసాని సరస్వతి సత్యనారాయణ, విప్పల సాయి జ్యోతి, గడ్డి ప్రదీప్,పాల్గొన్నారు.

## మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**మోత్కూర్, ఆగష్టు 20,వెలుతురు :**

మోత్కూర్ మండల కేంద్రంలో తుంగతుర్తి శాసన సభ్యులు శ్రీ మందుల సామెలు గారి ఆదేశానుసారం స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి 82 వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్ గారు మాట్లాడుతూ భారత దేశ మాజీ ప్రధాన మంత్రి, భారత దేశ యువ నాయకత్వానికి ప్రతీక అయిన శ్రీ రాజీవ్ గాంధీ తన 40 సంవత్సరాల వయస్సులో భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించి, దేశంలో అత్యంత చిన్న వయస్సులో భారత దేశానికి ప్రధాన మంత్రి అయిన నాయకుడిగా చరిత్ర లో



నిలిచారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై ప్రత్యేక దృష్టి పెట్టిన రాజీవ్ గాంధీ గారు భారత దేశాన్ని 21 వ శతబ్దం లోకి తీసుకెళ్లాలనే దూర దృష్టి తో కంప్యూటరీకణకు, టెలికాం రంగానికి పునాది వేశారు. అదేవిదంగా యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పిస్తూ ఓటు హాక్కు వయస్సు ను 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించారని కొనియాడారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం: మోతె శోభన్ రెడ్డి

**వెలుతురు హైదరాబాద్ ఆగస్టు 20:**

భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు మోతె శోభన్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోతె శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తిగా నిలిచిన నాయకుడని, ఆధునిక భారతదేశ నిర్మాణంలో సాంకేతికత, సమాచార రంగం, విద్య, యువత అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. దేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు తీసుకెళ్లడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ జయంతిని దేశవ్యాప్తంగా



'సద్భావనా దివస్' గా కూడా నిర్వహిస్తూ, జాతీయ సమైక్యత, శాంతి, సౌభ్రాతృత్వం, మత సామరస్యం వంటి విలువలను ప్రజల్లో పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

## కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ఒక న్యాయమా? అగ్రకులాలకు ఒక న్యాయమా?

- బీసీ మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీస్ ఇవ్వడంపై బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

బీసీ మంత్రి కొండా సురేఖకు కాంగ్రెస్ పార్టీ షోకాజ్ నోటీస్ ఇవ్వడంపై బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీల విషయంలో ఒక న్యాయం,అగ్రకులాల విషయంలో మరో న్యాయం అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించడం సరికాదని ఆయన మండిపడ్డారు. మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఒక వ్యాఖ్య చేసిన నేపథ్యంలో మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీస్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని జాజుల లింగం గౌడ్ ప్రశ్నించారు. అదే సమయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తరచూ వ్యాఖ్యలు చేస్తున్నార ని, లాంట పృడు వాళ్ళ అన్న అయిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కూడా షోకా జ్ నోటీసులు




ఇచ్చారా అని ప్రశ్నించారు.అలాంటప్పుడు వారికి ఎందుకు ఇలాంటి షోకాజ్ నోటీసులు ఇవ్వడం లేదో కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ఒక న్యాయమా? అగ్రకులాలకు ఒక న్యాయమా? అని జాజుల లింగం గౌడ్ ప్రశ్నించారు. పార్టీ అంతర్గత వ్యవహారాల్లో కూడా సామాజిక న్యాయం, సమానత్వం పాటించాల్సిన అవసరం ఉందన్నారు.బీసీ మంత్రి కొండా సురేఖకు ఇచ్చిన షోకాజ్ నోటీసును వెంటనే వెనక్కి తీసుకోవాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

## విటల్‌వాడిలో ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఫెన్సింగ్, శుభ్రత చర్యలు

- మాజీ కార్పొరేటర్ శ్రీమతి మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

విటల్‌వాడి ప్రాంతంలోని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫెన్సింగ్ లేకపోవడంతో పాటు చెత్త కుప్పలు పేరుకుపోతున్న సమస్యను స్థానిక కార్పొరేటర్ శ్రీమతి మహాలక్ష్మి రామన్ గౌడ్ గారు సుల్తాన్‌బజార్ ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ట్రాన్స్‌ఫార్మర్ల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను కోరారు. దీనిపై స్పందించిన ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ అధికారులు ప్రతి మంగళవారం, శుక్రవారం రోజుల్లో క్లీనింగ్ పనులు చేపడతామని తెలిపారు.అయితే క్లీనింగ్ పనులు చేపట్టే ముందు సానిటేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులకు సమాచారం అందించి, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ మరియు సానిటేషన్ డిపార్ట్‌మెంట్ సమన్వయంతో పనులు నిర్వహిస్తే మరింత మెరుగ్గా ఉంటుందని స్థానిక కార్పొరేటర్ శ్రీమతి మహాలక్ష్మి రామన్ గౌడ్ గారు



సూచించారు. ఈ విధంగా రెండు విభాగాలు సమన్వయంతో పనిచేయడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు ప్రజలకు కూడా మరింత సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. అలాగే ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫెన్సింగ్ లేకపోవడం వల్ల చిన్నపిల్లలు, కాలేజీ విద్యార్థులు, స్థానిక ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆమె అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది, ప్రమాదం కలగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

- రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలి - AMC ఛైర్మన్ గంట, మండల అధ్యక్షులు సమ్మిగౌడ్..

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 20:**

కేసముద్రం మున్సిపాలిటీ మార్కెట్‌లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, యువ నాయకుడు శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ యువతపై నమ్మకంతో ఓటు హక్కు వయసును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి ప్రజాస్వామ్యంలో యువతకు భాగస్వామ్యం కల్పించారని తెలిపారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, నూతన విద్యా విధానం, ఐటీ, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. అత్యంత చిన్న వయస్సులోనే ప్రధాని అయ్యిన ఘనత మన రాజీవగాంధీ గారిది అని,దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాల కల్పనలో రాజీవ్ గాంధీ గారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో ఆయన చూపిన దూరదృష్టి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. శ్రీలంకలో శాంతి స్థాపనకు కృషి చేసిన రాజీవ్ గాంధీ గారు 1991లో శ్రీపెరంబుదూరులో ఎల్‌టీటీఈ మానవ బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు.నవ భారత నిర్మాణానికి కంప్యూటర్ యుగాన్ని పరిచయం చేసి ఈ రోజు భారతదేశ యువత ప్రపంచ నలుమూలల అగ్రగామి లో ఉండేలా చేసిన ఘనత రాజీవ్ గాంధీ గారిది అని గుర్తుచేశారు..రాజీవ్ గాంధీ గారి ఆశయా లు, సద్భావన, ఐక్యత, యువత సాధికారతను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మున్సిపల్ ఛైర్‌పర్సన్ సునీత వెంకన్న , PACS వైస్ చైర్మన్‌అంబటి మహేందర్ రెడ్డి , కౌన్సిలర్లు వల్లందాసు ఉమా రవి,సునీత బధ్యనాయక్, రాంబాబు, రడం వెంకన్న, రడం శ్రీనివాస్, తరాల వీరేష్, దామరకొండ ప్రవీణ్, సామల నర్సయ్య,వసంత రావు,ఆరిద్రపు కుమార్, పార్వతి, ప్రభావతి, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ నాయకులు, యువజన, మహిళా



కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ వెలుతురు ఆగస్టు 20:**

భారత మాజీ ప్రధాని, దివంగత శ్రీ రాజీవ్ గాంధీ గారి 82వ జయంతి సందర్భంగా నల్గొండ పట్టణంలో హైదరాబాద్ రోడ్డులోని రాజీవ్ గాంధీ విగ్రహానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.దేశాభివృద్ధి, ఆధునిక భారత నిర్మాణం కోసం రాజీవ్ గాంధీ గారు చేసిన విశేష సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.



**ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కామెంట్స్:**

నాడు విప్లవాత్మక మార్పులు తెచ్చి భవిష్యత్ భారతానికి బాటలు వేసిన విజనరీ లీడర్,భారత మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి 82వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాం.. .40 ఏళ్ల వయసులోనే ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టి, భారతదేశపు అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా ఆయన రికార్డు సృష్టించారు.రాజీవ్ గాంధీ గారు ఈ దేశానికి కేవలం ప్రధానమంత్రిగా మాత్రమే సేవ చేయలేదు. భవిష్యత్ భారతదేశాన్ని ముందుగానే ఊహించి, ఆ దిశగా దేశాన్ని నడిపించిన దార్శనిక నాయకుడు.ప్రపంచం సాంకేతిక విప్లవం వైపు అడుగులు వేస్తున్న సమయంలో భారతదేశం కూడా ఆ మార్పులో ముందుండాలని రాజీవ్ గాంధీ గారు కలలు కన్నారు. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్ రంగాలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యతే ఈ రోజు మనం చూస్తున్న డిజిటల్ భారతదేశానికి బలమైన పునాది వేసింది. గ్రామం నుంచి నగరం వరకు సమాచార సాంకేతికత విస్తరించడానికి ఆయన తీసుకున్న నిర్ణయాలు ఎంతో దూరదృష్టితో కూడుకున్నవి.యువతపై ఆయనకు అపారమైన నమ్మకం ఉండేది. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ఆయన బలంగా విశ్వసించారు. అందుకే దేశ రాజకీయ వ్యవస్థలో యువతకు మరింత భాగస్వామ్యం కల్పించేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ముఖ్యంగా ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడం ద్వారా దేశ భవిష్యత్తును నిర్ణయించే హక్కును కోట్లాది మంది యువతకు అందించారు. యువత కేవలం దేశ భవిష్యత్తు మాత్రమే కాదు... దేశ వర్తమానంలోనూ భాగస్వాములేనని రాజీవ్ గాంధీ గారు చాటి చెప్పారు.స్థానిక సంస్థలకు రాజ్యాంగబద్ధమైన బలం కల్పించాలనే ఆలోచనకు కూడా ఆయన ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామ పంచాయతీలు, స్థానిక సంస్థలు బలపడితేనే ప్రజాస్వామ్యం క్షేత్రస్థాయిలో బలపడుతుందని ఆయన విశ్వసించారు. పంచాయతీరాజ్ వ్యవస్థకు మరింత బలం చేకూర్చే సంస్కరణలకు ఆయన ప్రభుత్వం పునాది వేసింది.గ్రామీణ భారతదేశ అభివృద్ధి కోసం కూడా రాజీవ్ గాంధీ గారు ప్రత్యేక దృష్టి పెట్టారు. అభివృద్ధి ఫలాలు ఢిల్లీ, హైదరాబాద్, ముంబై వంటి నగరాలకే పరిమితం కాకుండా దేశంలోని ప్రతి గ్రామానికి చేరాలని ఆయన కోరుకున్నారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి, పేదల సంక్షేమం, తాగునీరు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక అవసరాలపై ఆయన దృష్టి సారించారు.దేశంలోని పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందాల్సిన ప్రతి రూపాయి పూర్తిగా చేరడం లేదన్న విషయాన్ని ఆయన స్వయంగా ప్రస్తావించారు.వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఈ ఆలోచనలే తరువాతి కాలంలో సాంకేతికత ఆధారిత పరిపాలన, ప్రత్యక్ష ప్రయోజన బదిలీ వంటి అనేక సంస్కరణలకు మార్గం సుగమం చేశాయి.విద్య, సాంకేతిక విద్య, ఉన్నత విద్య రంగాల్లో కూడా ఆయన అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇచ్చారు.

గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు కూడా నాణ్యమైన విద్య అందాలన్నది ఆయన ఆలోచన.భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలన్నది రాజీవ్ గాంధీ గారి ప్రధాన లక్ష్యం.కానీ..దేశం కోసం, ప్రజల కోసం పనిచేస్తున్న ఒక యువ నాయకుడిని ఉగ్రవాదం మనకు దూరం చేసింది. చిన్న వయసులోనే దేశానికి నాయకత్వం వహించి, అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో భారతదేశాన్ని ముందుకు నడిపించిన రాజీవ్ గాంధీ గారి సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి.ఈ రోజు ఆయన జయంతి సందర్భంగా మనం ఆయనకు నిజమైన నివాళి అర్పించాలంటే... ఆయన కలలు కన్న ఆధునిక, శాస్త్రీయ, సాంకేతికంగా అభివృద్ధి చెందిన, యువతకు అవకాశాలు కల్పించే, గ్రామీణ భారతదేశాన్ని బలోపేతం చేసే భారతదేశ నిర్మాణానికి మనమంతా కృషి చేయాలి.ముఖ్యంగా యువతకు నేను ఒక మాట చెప్పాలనుకుంటున్నాను.తండ్రి చూపిన బాటలో,వారి ఆశయాలకు అనుగుణంగా నడుస్తూ..ఈ దేశ యువత కోసం లాఠీ దెబ్బలు తినడానికి కూడా వెనకాడని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు దేశానికి ప్రధాని కావాల్సిన అవసరం ఉన్నది..రాజకీయాలకు అతీతంగా "భారత్ జోడో" యాత్ర చేపట్టి దేశంలో అందరూ సమానమే, ద్వేషాలు వద్దు అని బలమైన సందేశం ఇచ్చారు..సోనియా గాంధీ గారు నాడు రాజీవ్ గాంధీ చనిపోయి తీవ్ర బాధలో ఉన్న కూడా..దేశం కోసం AICC అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు..రెండు సార్లు ప్రధానిగా అవకాశం వచ్చిన వదులుకున్నారు. తెలంగాణ కల సాకారం చేసిన సోనియా గాంధీ గారు నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను...దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత రాజీవ్ గాంధీ గారికి మరోసారి నా హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ...

**ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను.**

నేటి S.I.R పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి..ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలి. ఉన్నవారు జాగ్రత్తగా చూసుకోవాలి. ముసాయిదాలో తమ ఓటు లేకుంటే ఫిర్యాదు ద్వారా,స్థానిక BLA,BLO ల సహకారంతో మళ్లీ ఓటు పొందే అవకాశం ఉన్నది..ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. నాయకులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్న..



# ఇంటి తాళం పగులగొడుతుండగా దొంగ అరెస్ట్

- కాలనీ వాసుల అప్రమత్తతతో తప్పిన చోరీ
- ఇనుప రాడ్, మొబైల్ స్వాధీనం

**శంకర్‌పల్లి, వెలుతురు ఆగస్టు 20 :**

ఇంటి తాళం పగులగొట్టి దొంగతనానికి యత్నించిన ఓ పాత నేరస్తుడిని శంకర్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. కాలనీ వాసులు అప్రమత్తంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో చోరీ యత్నం విఫలమైంది.పోలీసుల వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ఫతేనగర్, ఎల్‌బీఎస్ నగర్‌కు చెందిన వేముల నర్సింహ అలియాస్ చిమకాండ్ల నర్సింహ (36) పెయింటర్‌గా పని చేస్తున్నాడు. గతంలోనూ దొంగతనం కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లిన అతడు ఈ నెల 4న జైలు నుంచి విడుదలయ్యాడు. అనంతరం మద్యం, వ్యక్తిగత ఖర్చుల కోసం డబ్బులు లేకపోవడంతో తిరిగి దొంగతనాలకు పాల్పడాలని నిర్ణయించుకున్నట్లు విచారణలో వెల్లడైంది.నగరంలో చోరీ చేస్తే సులభంగా పట్టుబడే అవకాశం ఉందని భావించి శంకర్‌పల్లిని ఎంచుకున్నాడు. ఈ నెల 19న ఉదయం సనత్‌నగర్ నుంచి రైలులో శంకర్‌పల్లి చేరుకున్న నర్సింహ.. అనంతరం కల్లు సేవించి, పలు ప్రాంతాల్లో తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గమనించాడు. సాయంత్రం ఓ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించి, చుట్టుపక్కల ఎవరూ లేరని నిర్ధారించుకున్నాడు.తన వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్‌తో ఇంటి తాళం పగులగొట్టేందుకు ప్రయత్నిస్తుండగా శబ్దం రావడంతో కాలనీ వాసులు అక్కడికి చేరుకుని నిందితుడిని పట్టుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించి అప్పగించారు. నిందితుడి వద్ద నుంచి సుమారు అడుగు పొడవు గల ఇనుప రాడ్, మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిపై గతంలో సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన రెండు దొంగతనం కేసుల్లో జైలుశిక్ష అనుభవించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి చట్టప్రకారం తదుపరి చర్యలు చేపట్టగా, కేసు దర్యాప్తు కొనసాగుతోంది.



# పోచారంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

- ఇప్పటి దాకా అభివృద్ధిపై మాత్రమే దృష్టి సారించా
- సోషల్ మీడియాలో పిచ్చి ప్రేలాపనలపట్ల ఇకపై భరతం పడతాం
- తీరుమారకపోతే మా కార్యకర్తలే ఉరికించి తంతారు

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హెచ్చరిక



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 20:**

ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో1.05 కోట్ల రూపాయలతో ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ఈసందర్భంగా మాట్లాడుతూఅభి వృ ద్దే లక్ష్యంగా ఇప్పటివరకు దృష్టి సారించానని ఇకమీదట పిచ్చి ప్రేలాపనలు చేస్తున్న వారి భర తంపడతామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హెచ్చరించారు ముందుగా20కోట్ల వ్యయంతో ని ర్మించిన గ్రామపంచాయతీ నూతనభవనాన్ని ప్రారంభించారుపంచాయతీ సిబ్బందితో సరదాగా సంభాషిస్తూవారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు అలాగే గ్రామంలో రూ.50లక్షలతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీని రూ.5లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డునుఎమ్మెల్యే ప్రారంభించారుఅలా గే.మరోరూ 20లక్షల వ్యయంతో భూగర్భ డ్రై నేజీ, రూ10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి మల్ రెడ్డి శంకుస్థాపన చేశారు పోచారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో లబ్ధిదారులతో కలిసి మల్ రెడ్డి రంగా రెడ్డి గృహప్రవేశం చేశారుఏళ్లతర బడిగా దోచుకున్న వారికి కోట్ల రూపా యలు తెచ్చితానుఅభివృద్ధి చేస్తుంటే కడుపుమంటగా ఉందన్నారు.అందుకే సోషల్ మీడియా లో పిచ్చిపిచ్చి పోస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారుఇకపై తీరు మారకుంటే తాటతీయాల్సి వ స్తుందని స్పష్టం చేశారు ఇదేతీరుగా వ్యవహరిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఉరికించి కొడతారని హెచ్చరించారు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 20 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ మరియు బ్రహ్మకుమారి సామాజిక సేవ విభాగం ఆధ్వర్యంలో దాది ప్రకాశ మణి జీ 19వ శృతి దివసం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో 22 మంది రక్త దాతలు రక్తాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి మరియు లక్ష్మీ అక్క గారు లయన్స్ క్లబ్ రీజన్ చైర్మన్ రాజ్ కుమార్ గారు జోన్ చైర్మన్ వెంకటరావుగారు ఆర్ సి ఓ చంద్రశేఖర్ గారు నారాయణఖేడ్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్ ప్రధాన కార్యదర్శి మల్లేశం ట్రెజరర్ పాండురంగారెడ్డి లైన్స్ సభ్యులు ప్రసన్నకుమార్ ముద్దస్సిర్ రాజేష్ రెడ్డి అబ్రార్ హైమద్ కొందరు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# ఆదిభట్ల సర్కిల్‌లో రూ.71 లక్షల స్వీపింగ్ మిషన్ ఎవరు మాయం చేశారు?

- ఆదిభట్ల సర్కిల్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకుల ధర్నా
- ప్రజా ధనం వృథా చేస్తే సహించేది లేదు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్

**తుర్కయంజాల్,వెలుతురు ఆగస్టు 20:**

ఆదిభట్ల సర్కిల్ పరిధిలో ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సిన సుమారు రూ.71 లక్షల విలువైన స్వీపింగ్ మిషన్ మాయమైన ఘటనపై రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాగన్నగుడలోని ఆదిభట్ల సర్కిల్ కార్యాలయం వద్ద 53, 56వ డివిజన్ల అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల తీరును ఎండగాడుతూ నినాదాలు చేశారు. అనంతరం రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల పన్నుల రూపంలో సమకూరిన నిధులతో కొనుగోలు చేసిన ప్రభుత్వ యంత్రం ఎక్కడికి వెళ్లింది దానిని ఎవరు మాయం చేశారు ప్రస్తుతం అది ఎక్కడ ఉంది అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసినా, ప్రభుత్వ ఆస్తులను నిర్లక్ష్యం చేసినా సహించేది లేదన్నారు. స్వీపింగ్ మిషన్ వ్యవహారంపై బాధ్యులను గుర్తించి,




ప్రభుత్వ ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకోవడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. స్లీపింగ్ మిషన్ విషయమై అధికారులు పూర్తి వివరాలను తెలపాలని, అధికారులు త్వరితగతిన స్లీపింగ్ మిషన్ ను తీసుకువచ్చి ప్రజల అవసరాలకు వినియోగించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొత్త అశోక్ గౌడ్,నోముల దయానంద్ గౌడ్,బచ్చిగళ్ళ రమేష్, కొండ్రు పురుషోత్తం ,కందాల బలదేవరెడ్డి,మాజీ కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్,తుల నరసింహ గౌడ్, కొత్త రామ్ రెడ్డి,సానేం అర్జున్ గౌడ్, పాపయ్య గౌడ్,శ్రవణ్ కుమార్ గౌడ్,నందగిరి సురేష్,గుండ కృష్ణ,ధార వెంకటేష్,విశాల్ గౌడ్, శివ గౌడ్ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# మాధాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం : యువతి మృతి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

2026 ఆగస్టు 16న మధ్యాహ్నం సుమారు 3:00 గంటల సమయంలో హైదరాబాద్ మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్ ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో భారతి ముఖి (26) అనే యువతి మృతి చెందింది. ఆమె ఇనార్బిట్ మాల్‌లోని లైఫ్‌స్టైల్ స్టోర్‌లో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తోంది. సంఘటన జరిగిన రోజు భారతి ముఖి తన సహోద్యోగి పూజా అశోక్‌తో కలిసి ఐటీసీ కోహినూర్ సమీపంలో భోజనం తీసుకురావడానికి వెళ్లింది. అనంతరం ఇనార్బిట్ మాల్ వైపు తిరిగి వస్తుండగా, మాల్ ఎదురుగా రోడ్డు దాటుతున్న సమయంలో TG-09-G-0666 నంబర్ గల కారు వేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి భారతి ముఖిని ఢీకొట్టింది.ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర రక్తస్రావ గాయం కావడంతో వెంటనే జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 1238/2026ను BNS సెక్షన్ 106(1) కింద నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో ప్రమాద సమయంలో కారును నడిపిన వ్యక్తిగా లింగమనేని సంజుష్, తండ్రి లింగమనేని రమేష్, వయస్సు 21 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: హైటెక్ సిటీ, మాదాపూర్ను పోలీసులు గుర్తించారు. అదే రోజు అతడిని అదుపులోకి తీసుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షతో పాటు డ్రగ్ పరీక్ష నిర్వహించారు. అలాగే రక్తన మూనాలను సేకరించి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (FSL)కి పరీక్షల కోసం పంపించారు.ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం PME (Post-Mortem Examination) నివేదికతో పాటు ఇతర ఆధారాల సేకరణపై దర్యాప్తు కొనసాగుతోంది.



# ఆరుట్ల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప మంకాలమ్మ బోనాలు ఉత్సవాలు

- బీరప్పకు మంకాలమ్మకు ప్రత్యేక పూజలు చేసిన కురుమ సంఘం పెద్దలు

**మంచాల వెలుతురు ఆగస్టు 20:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కురుమ సంఘం అధ్యక్షుడు మార బీరప్ప అరిగేకృష్ణయ్యకురుమ సంఘం పెద్దలు బీరప్ప దేవాలయ కమిటీసభ్యులు కురుమ సంఘంయూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బీరప్ప మంకాలమ్మ బోనాల ఉత్సవాలు పోత రాజుల నృత్యాలతో శివ స త్తుల ఆటలతో ఒగ్గు కళాకారుల విన్యాసాలతో డిల్లెం బల్లెం డప్పు చప్పులతో బాణా సంచాలు పేల్చి అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈబోనాలఉత్సవాలో మహిళలు పెద్దఎత్తున బోనంనెత్తిన ఎత్తుకొని ఊరేగింపుగా బయలుదేరి ఆరుట్ల నడిబొడ్డునఉ న్న బొడ్రాయి వద్దకు



చేరుకొని ప్రత్యేక ప్రదక్షణాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం బీ రప్ప స్వామిదేవాలయంలో మాంకళమ్మ దేవాల యంలో బోనాలు సమర్పించి కురుమ సంఘం పెద్దలు ప్రత్యేక పూజలు చేశారు ఈకార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు యువకులు మహిళలు పెద్దఎత్తున పాల్గొని బోనాల ఉత్సవాలు విజయవంతం చేశారు.



### విజయవంతంగా ఎల్కతుర్తి మండలంలో

# పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమం

- **ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే ప్రజా పాలన లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్**





**హనుమకొండ జిల్లా, వెలుతురు ఆగస్టు 20:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో "పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. కేశవాపూర్, రామకృష్ణాపూర్, తిమ్మాపూర్, గుంటూరుపల్లి, ఆరేపల్లి, బావుపేట తదితర గ్రామాల్లో ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీల వద్ద అధికారులతో సమీక్షలు నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సాధ్యమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల్లో మిగిలిన సమస్యలకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపాలని అధికారులకు స్పష్టం చేశారు.

### సంక్షేమ పథకాలతో గ్రామీణ ప్రజలకు అండ

ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను మంత్రి సమీక్షించారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, రూ.500కే గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సన్నవడ్ల బోనస్, కొత్త రేషన్ కార్డులు, భూ భారతి, కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ తదితర పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు ప్రయోజనం అందుతున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు.మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు అందించడంతో పాటు మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు.

### గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ఎల్కతుర్తి మండలంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, లింక్ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, వీవో భవనాలు, వాటర్ ప్లాంట్లు, కమ్యూనిటీ హాళ్లు, ఆలయాల అభివృద్ధి, చెరువులు, కాలువలు, స్మశానవాటికలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

కేశవాపూర్‌ను మండలంలో సోలార్ మోడల్ విలేజ్‌గా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్, సోలార్ పంపుల ఏర్పాటుకు చర్యలు తీసుకుని, అవసరానికి మించి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను విక్రయించుకునే అవకాశాలను కల్పిస్తామని తెలిపారు.రామకృష్ణాపూర్‌ను మోడల్ గ్రామంగా అభివృద్ధి చేస్తామని, నూతన గ్రామ పంచాయతీ భవనం, వాటర్ ప్లాంట్, రేషన్ షాపు, అంతర్గత రోడ్లు, ఆలయాల అభివృద్ధి వంటి పనులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుంటూరుపల్లి–కేశవాపూర్ రహదారికి రూ.3.5 కోట్లతో పనులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

### రహదారులు, మౌలిక వసతులపై దృష్టి

గ్రామాల మధ్య రహదారి సౌకర్యాన్ని మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. గుంటూరుపల్లి నుంచి కేశవాపూర్, కేశవాపూర్ నుంచి అంబాల, పెంబర్తి తదితర ప్రాంతాలకు రహదారుల అభివృద్ధితో పాటు గ్రామాల్లో అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను దశలవారీగా పూర్తి చేస్తామని చెప్పారు. ప్రజలు కోరుతున్న స్థానిక సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.

### జల సంరక్షణకు "జల సిరి"

తక్కువ వర్షపాతం, భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో జల సంరక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. "జల సిరి" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, బోర్‌వెల్ ఇంజెక్షన్ పాయింట్లు, వాటర్ పిట్లు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రభుత్వం రూ.6,500 వరకు సహాయం అందిస్తుందని తెలిపారు. రైతులు ప్రతి పొలంలో ఫామ్ పాండ్లు నిర్మించుకోవాలని, నీటి వనరులను సంరక్షించుకోవాలని సూచించారు.

### ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం

రైతులు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ఆయిల్‌పామ్ సాగుతో కోతుల బెడద తగ్గడంతో పాటు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కేశవాపూర్‌లో 300 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపడితే గ్రామ అభివృద్ధికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్లు

కొత్త పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా, హెచ్ఐవీ తదితర అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### మహిళా సాధికారత – ప్లాస్టిక్‌కు స్వస్తి

మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని బీసీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని చెప్పారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకులను అందిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో జరిగే వివాహాలు, శుభకార్యాలు, ఇతర కార్యక్రమాల్లో ప్లాస్టిక్ సామగ్రికి బదులుగా స్టీల్ సామగ్రిని వినియోగించాలని పిలుపునిచ్చారు.

### విద్య, వైద్యానికి ప్రాధాన్యత

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పని చేయాలని మంత్రి సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పల్లె దవాఖానల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

### ప్రతి గ్రామం అభివృద్ధి చెందే వరకు నిరంతర పర్యవేక్షణ

"పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంత మేరకు చేరుతున్నాయో తెలుసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, అధికారుల సమక్షంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. గ్రామాల అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడతామని స్పష్టం చేశారు. ఎల్కతుర్తి మండలంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంతో పాటు, ప్రజా సంక్షేమం, మౌలిక వసతులు, వ్యవసాయం, విద్య, వైద్యం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# తిమ్మాపూర్ బీసీ గురుకుల పాఠశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ



- **విద్యార్థినులతో ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి**
- **చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన**
- **భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకొని అన్ని రంగాల్లో రాణించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్**

**హనుమకొండ జిల్లా, వెలుతురు ఆగస్టు 20:** హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులతో ముచ్చటించి వారి చదువులు, వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అందుతున్నాయా లేదా అని మంత్రి ఆరా తీశారు. విద్యార్థినుల ఆరోగ్యం, విద్యతో పాటు వారికి అందుతున్న సౌకర్యాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థినులతో విద్యా విషయాలపై మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువుతో పాటు విద్యార్థినులలో ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కరికులం యాక్టివిటీస్‌ను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి విద్యార్థినులతో సరదాగా ముచ్చటిస్తూ పాటలు పాడించారు, కథలు చెప్పించారు. ప్రతిభ కనబరిచి పాటలు పాడిన విద్యార్థినులను మంత్రి సత్కరించి అభినందించారు.రేపటి భవిష్యత్‌పై స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

తాము చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థినులకు సూచించారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్య, క్రమశిక్షణతో పాటు ప్రతిభను పెంపొందించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు.



## U.S.–INDIA CORRIDOR
## EMPLOYEE MATCHING GRANTS CHECKLIST

**RED FLAG / EVIDENCE / POSSIBLE VIOLATION / WHICH AUTHORITY TO REPORT TO**

**USE THIS CHECKLIST TO ENSURE YOUR DONATION AND EMPLOYER MATCH ARE LEGITIMATE, TRANSPARENT AND COMPLIANT**

**THE FLOW**

Employee (U.S./NRI) → Donation to Indian Organization → Employer Matching Grant

**U.S. RULES (KEY POINTS)**
- Employer matches only per its written policy.
- IRS rules prohibit political campaign intervention.
- Donations must be to eligible charitable organizations.
- Misrepresentation can lead to tax, legal and employment consequences.

Ref: IRS.gov

**INDIA RULES (KEY POINTS)**
- FCRA regulates receipt and use of foreign contribution.
- Political parties generally cannot receive foreign funds.
- Funds must be used only for declared lawful purposes.
- Proper accounts, reporting and disclosures are mandatory.

Ref: MHA.gov.in | FCRAonline.gov.in

**WHO THIS COVERS**
- Indian Political Parties
- Religious / Missionary Organizations
- Swami / Baba / Spiritual Institutions
- Hospitals (including those run by trusts)
- Indian NGOs / Societies / Trusts / Section 8 Companies

| RED FLAG (WHAT TO WATCH FOR) | EVIDENCE TO LOOK FOR (WHAT PROVES IT) | POSSIBLE VIOLATION (EXAMPLES) | WHICH AUTHORITY TO REPORT TO |
|---|---|---|---|
| Donation money returned to employee after employer match ("Recycling" scheme) | • Bank transfers back to employee<br>• Cash withdrawals after match<br>• Internal emails/WhatsApp chats<br>• Acknowledgment of refund | • Misrepresentation to employer<br>• Fraud / Breach of trust<br>• False charitable contribution<br>• FCRA misuse (if foreign funds retained) | • Employer Ethics/Compliance<br>• IRS – Tax Exempt & EO Division<br>• Indian ECI (for political misuse)<br>• MHA – FCRA Division |
| Donation routed to political party directly or through an NGO | • Transfers to political party accounts<br>• NGO grants to political entities<br>• Purpose mentioned as political activities, campaigns | • Violation of employer policy<br>• Foreign contribution to political party (prohibited in India)<br>• FCRA violation | • Employer Compliance<br>• Election Commission of India (ECI)<br>• MHA – FCRA Division |
| Donation to religious/ missionary organization misrepresented as secular/charitable | • Organization's website & objects<br>• Use of funds for religious activities<br>• Communications with donor<br>• Matching grant application details | • Misrepresentation to employer<br>• Breach of matching policy (if religious orgs excluded)<br>• FCRA violation (if activities beyond declared purpose) | • Employer Compliance<br>• MHA – FCRA Division |
| Donation to Swami/ Baba/Spiritual Trust or Ashram (high-risk if policy excludes religion) | • Trust deed / objects clause<br>• Photos, videos of religious events<br>• Use of funds for spiritual activities<br>• Related party transactions | • Misrepresentation to employer<br>• Breach of policy<br>• FCRA violation (if funds used for religious/spiritual purposes beyond declared charitable work) | • Employer Compliance<br>• MHA – FCRA Division |
| Donation to Hospital run by religious trust or Baba organization (cover story risk) | • Hospital ownership documents<br>• Trust control of hospital<br>• Fund diversion to trust/ashram<br>• Payment to related entities | • Misrepresentation to employer<br>• Funds diverted to non-charitable religious activities<br>• FCRA violation | • Employer Compliance<br>• MHA – FCRA Division<br>• State Health Department (for hospital violations) |
| Donation to NGO with no real charitable work (shell or pass-through entity) | • Minimal or no activities on ground<br>• Same address for many NGOs<br>• Majority funds transferred onward<br>• No annual reports / poor accounts | • Misrepresentation to employer<br>• Money laundering (PMLA)<br>• FCRA violation<br>• Fraud | • Employer Compliance<br>• MHA – FCRA Division<br>• ED (Enforcement Directorate)<br>• Income Tax Department |
| False or incomplete information in matching grant application | • Mismatch in name, purpose, address<br>• False description of organization<br>• Missing legal status / FCRA details | • Misrepresentation / Fraud<br>• Violation of employer policy<br>• Possible tax consequences | • Employer Compliance<br>• IRS<br>• MHA – FCRA Division |
| Onward transfer to related/affiliated organizations without transparency | • Grants to related entities<br>• Common trustees/directors<br>• No public disclosure<br>• Layering of transactions | • Violation of FCRA conditions<br>• Diversion of foreign funds<br>• Breach of trust | • MHA – FCRA Division<br>• Income Tax Department |
| Mismatch between declared purpose and actual use of funds | • Expense statements<br>• Photos, invoices, programs<br>• Field verification reports<br>• Independent audits | • Violation of FCRA rules<br>• Breach of charitable purposes<br>• Criminal breach of trust | • MHA – FCRA Division<br>• State Charity Commissioner<br>• Income Tax Department |
| Employees repeatedly making large donations to same high-risk entity | • Pattern of donations & matches<br>• Same employees & same NGO<br>• Large amounts vs. income level | • Possible collusion<br>• Abuse of matching program<br>• Money laundering risk | • Employer Compliance<br>• MHA – FCRA Division<br>• FIU-IND (Financial Intelligence Unit) |

**IF YOU SUSPECT MISUSE – WHAT TO DO**
- Collect documents (receipts, emails, bank statements).
- Verify organization's status (FCRA, registration, activities).
- Check your employer's matching gift policy carefully.
- Raise concern through internal ethics/compliance channel.
- If unresolved, report to appropriate authorities.
- Do not participate in or assist any refund or pass-through.

**KEY AUTHORITIES – CONTACT POINTS**
- Employer Ethics / Compliance Office (First Point of Contact)
- IRS – Tax Exempt & Government Entities Division https://www.irs.gov/charities-non-profits
- MHA – FCRA Division, Government of India https://fcraonline.gov.in | https://www.mha.gov.in
- Election Commission of India (ECI) https://eci.gov.in
- Enforcement Directorate (ED) https://www.enforcementdirectorate.gov.in
- Income Tax Department, India https://www.incometax.gov.in
- State Charity Commissioner / Registrar of Societies

**SAFE & LEGIT DONATIONS – GOLDEN RULES**

Donate only to eligible, transparent, well-governed organizations.
- Ensure organization is FCRA registered (if receiving foreign funds) and compliant.
- Follow your employer's matching policy exactly.
- Never expect or accept a refund of your donation.
- Ensure funds are used for declared charitable purposes only.
- Keep all documents and communicate transparently.

**REMEMBER**
An employee match should multiply your genuine charity – not create corporate money through refunds or hidden arrangements.

**BE TRANSPARENT. BE COMPLIANT. PROTECT YOUR EMPLOYER, YOURSELF & THE CAUSE.**

This poster is for awareness and general guidance only, not legal advice. Always consult legal or compliance professionals for specific situations. April 2025

# హైదరాబాద్ నుంచి ఆస్ట్రేలియా వరకు.. సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ప్రస్థానం



కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాతో

- 'ది రిపబ్లికన్ పార్టీ' వ్యవస్థాపకుడిగా విదేశీ గడ్డపై భారతీయ రాజకీయ స్వరం
- మోదీ, అల్బనీసి, కేసీఆర్, చంద్రబాబులతో పార్టీ అంశాలపై చర్చలు.. అమిత్ షాతో తాజా భేటీ
- వై.ఎల్. అశోక్, సీనియర్ జర్నలిస్టు

**వెలుతురు న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 20:**

విదేశీ గడ్డపై ఒక భారతీయుడు రాజకీయ పార్టీని స్థాపించడం సాధారణ విషయం కాదు. అందులోనూ హైదరాబాద్‌లో మూలాలున్న వ్యక్తి ఆస్ట్రేలియాలో రాజకీయ వేదికను నిర్మించడం మరింత ఆసక్తికరమైన పరిణామం. ఆస్ట్రేలియాలో 'ది రిపబ్లికన్ పార్టీ'ని స్థాపించిన సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ప్రస్థానం ఇప్పుడు ప్రత్యేకంగా చర్చనీయాంశమవుతోంది.విదేశాల్లో స్థిరపడిన భారతీయులు ఆర్థికంగా ఎదగడంతో పాటు అక్కడి సామాజిక, రాజకీయ వ్యవస్థలోనూ తమ భాగస్వామ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందనే ఆలోచనతో సాయిని రాజ్‌కుమార్ తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించినట్లు తెలుస్తోంది. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, సామాజిక సేవ, ప్రజాస్వామ్య విలువలను కేంద్రంగా చేసుకుని ఆస్ట్రేలియాలో రాజకీయ వేదికను నిర్మించాలన్న ప్రయత్నంగా ఆయన పార్టీని చూడవచ్చు.

### హైదరాబాద్ మూలాలు.. ఆస్ట్రేలియాలో రాజకీయ అడుగు

తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన సాయిని రాజ్‌కుమార్ ఆస్ట్రేలియాలో స్థిరపడినా తన భారతీయ మూలాలను, ముఖ్యంగా తెలంగాణతో ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. ఆస్ట్రేలియాలోని భారతీయులు, తెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు రాజకీయ వేదిక అవసరమనే ఆలోచనతో 'ది రిపబ్లికన్ పార్టీ'ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొంటున్నారు.

విదేశీ గడ్డపై పార్టీని స్థాపించడం ఒక అంశమైతే.. దానిని ప్రజల్లోకి తీసుకెళ్లడం మరో సవాలు. పార్టీకి స్పష్టమైన విధానం, ప్రజలతో నిరంతర సంబంధం, స్థానిక సమస్యలపై అవగాహన, పారదర్శక రాజకీయ విధానం, సామాజిక సేవ వంటి అంశాలే దాని భవిష్యత్ ప్రస్థానాన్ని నిర్ణయించనున్నాయి.

### ప్రధాని మోదీ ఆస్ట్రేలియా పర్యటనలోనూ పార్టీ ప్రస్తావన

సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ప్రయాణంలో మరో ఆసక్తికరమైన అంశం.. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా తన పార్టీకి సంబంధించిన అంశాలను ఆయనతో వివరించినట్లు చెప్పడం.ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా 'ది రిపబ్లికన్ పార్టీ' లక్ష్యాలు, ఆస్ట్రేలియాలోని భారతీయ సమాజం కోసం చేపట్టాలనుకుంటున్న కార్యక్రమాలు, రాజకీయంగా భారతీయుల భాగస్వామ్యం వంటి అంశాలను వివరించినట్లు సాయిని రాజ్‌కుమార్ పేర్కొంటున్నారు.భారత్–ఆస్ట్రేలియా సంబంధాలు వ్యూహాత్మకంగా, ఆర్థికంగా, ప్రజల పరస్పర సంబంధాల పరంగా బలపడుతున్న నేపథ్యంలో అక్కడి భారతీయ సమాజం రాజకీయంగా కూడా చురుకుగా మారడం ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

### ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీసి కు పార్టీ వివరాలు

ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ ఆల్బనీసి కు కూడా 'ది రిపబ్లికన్ పార్టీ' గురించి వివరించినట్లు సాయిని రాజ్‌కుమార్ చెబుతున్నారు. ఆస్ట్రేలియాలో భారతీయ సమాజం పెరుగుతున్న ప్రభావం, వారి సామాజిక అవసరాలు, రాజకీయ భాగస్వామ్యం వంటి అంశాలను అక్కడి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలన్న ప్రయత్నంగా దీనిని చూడవచ్చు.ఒకవైపు భారత నాయకత్వానికి తన రాజకీయ ఆలోచనలను



ఇరుదేశాల ప్రధాన మంత్రులైన నరేంద్ర మోదీ , అల్బనీస్ ల తో

వివరించడం.. మరోవైపు తాను నివసిస్తున్న దేశ నాయకత్వానికి పార్టీ ఉద్దేశాలను తెలియజేయడం ద్వారా రెండు దేశాల మధ్య ఉన్న భారతీయ సమాజపు అనుబంధానికి రాజకీయ కోణాన్ని జోడించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పవచ్చు.

### కేసీఆర్‌తోనూ రాజకీయ అంశాలపై చర్చ

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతో కూడా



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో

సాయిని రాజ్‌కుమార్ తన పార్టీ, రాజకీయ ప్రస్థానానికి సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమం నుంచి రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్ వంటి నాయకుడితో విదేశాల్లో భారతీయుల రాజకీయ భాగస్వామ్యం, పార్టీ నిర్మాణం, సామాజిక అంశాలపై చర్చ జరగడం సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ప్రయాణంలో మరో ముఖ్యమైన అంశంగా చెప్పవచ్చు.తెలంగాణలో పుట్టి పెరిగిన వ్యక్తిగా రాష్ట్ర రాజకీయ పరిణామాలను దగ్గరగా గమనించిన అనుభవం, ఆస్ట్రేలియాలో తన రాజకీయ ప్రయోగానికి కొంత మేర నేపథ్యంగా ఉపయోగపడుతున్నట్లు ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది.

### చంద్రబాబుతోనూ పార్టీ విషయాలపై చర్చ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కూడా సాయిని రాజ్‌కుమార్ పార్టీకి సంబంధించిన అంశాలను చర్చించినట్లు పేర్కొన్నారు.సాంకేతికత, ప్రవాస భారతీయుల భాగస్వామ్యం, అభివృద్ధి, పెట్టుబడులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సమాజంతో సంబంధాలు వంటి అంశాల్లో చంద్రబాబు నాయుడి అనుభవం నేపథ్యంలో ఈ చర్చకు ప్రాధాన్యం ఉందని సాయిని రాజ్‌కుమార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక వ్యక్తి ఆస్ట్రేలియాలో రాజకీయ పార్టీని నిర్మించడానికి చేస్తున్న ప్రయత్నానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులతో చర్చలు జరగడం ఒక ప్రత్యేకమైన కోణాన్ని ఆవిష్కరిస్తోంది.

### అమిత్ షాతో తాజా భేటీ.. కొత్త ఆసక్తి

ఈ పరిణామాలన్నింటి మధ్య కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సాయిని రాజ్‌కుమార్ న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో భేటీ కావడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.అమిత్ షాతో జరిగిన ముఖాముఖి సమావేశంలో రాజకీయాలు, సనాతన ధర్మం, భారతీయ విలువలు, సామాజిక సేవా కార్యక్రమాలు, విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల సామాజిక, రాజకీయ భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించినట్లు సాయిని రాజ్‌కుమార్ తెలిపారు.తనకు విలువైన సమయాన్ని కేటాయించి, ఆత్మీయంగా స్వాగతించిన అమిత్ షాకు



ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆల్బనీసి తో

ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీ ఎంతో ఆత్మీయంగా, ఫలప్రదంగా, ప్రోత్సాహకరంగా సాగిందని పేర్కొన్నారు.

### సనాతన ధర్మం.. సామాజిక సేవకు ప్రాధాన్యం

సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ఆలోచనల్లో సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి, సామాజిక సేవకు ప్రాధాన్యం ఉన్నట్లు ఆయన వెల్లడించిన అంశాలను బట్టి తెలుస్తోంది. అయితే విదేశీ సమాజంలో రాజకీయ కార్యకలాపాలను విస్తరించాలంటే భారతీయ సంస్కృతిని పరిరక్షించడంతో పాటు ఆస్ట్రేలియా బహుళ సాంస్కృతిక సమాజ స్వభావాన్ని, అక్కడి చట్టాలను, ప్రజాస్వామ్య విలువలను గౌరవించడం కూడా కీలకం.

సామాజిక సేవ రాజకీయాలకు బలమైన పునాది కావచ్చు. ప్రజల మధ్య పనిచేస్తూ వారి సమస్యలను అర్థం చేసుకోవడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం, యువతను రాజకీయ ప్రక్రియలో భాగస్వాములను చేయడం ద్వారా మాత్రమే ఒక రాజకీయ వేదికకు ప్రజాదరణ పెరుగుతుంది.

### పార్టీ స్థాపనకు మించిన అసలు సవాలు

'ది రిపబ్లికన్ పార్టీ' స్థాపన సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ప్రయాణానికి ఆరంభం మాత్రమే. ఒక పార్టీని స్థాపించడం కంటే దానిని ప్రజల్లోకి తీసుకెళ్లడం, నిర్దిష్ట విధానాలను రూపొందించడం, స్థానిక సమస్యలకు పరిష్కారాలను సూచించడం, ప్రజల విశ్వాసాన్ని సంపాదించడం అసలు సవాలు.ప్రత్యేకించి ఆస్ట్రేలియా వంటి బహుళ సాంస్కృతిక ప్రజాస్వామ్య దేశంలో భారతీయుల సమస్యలతో పాటు మొత్తం సమాజానికి సంబంధించిన అంశాలపై పార్టీ తన విధానాన్ని ఎలా రూపొందిస్తుంది? యువత, మహిళలు, వృత్తి నిపుణులు, కొత్తగా వలస వచ్చిన భారతీయులను ఏ స్థాయిలో భాగస్వాములను చేస్తుంది? ఆస్ట్రేలియా రాజకీయ వ్యవస్థలో పార్టీకి ఎంత మేరకు స్థానం లభిస్తుంది? అన్నది భవిష్యత్తులో తేలాల్సిన అంశం.

### విదేశీ గడ్డపై భారతీయ రాజకీయ స్వరం

ప్రపంచవ్యాప్తంగా భారతీయుల సంఖ్య, ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో విదేశాల్లో వారి రాజకీయ భాగస్వామ్యానికి కూడా ప్రాధాన్యం పెరుగుతోంది. వివిధ దేశాల్లో భారతీయ మూలాలున్న వ్యక్తులు స్థానిక రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న సందర్భంలో సాయిని రాజ్‌కుమార్ ఆస్ట్రేలియాలో పార్టీని స్థాపించడం కూడా అదే విస్తృత పరిణామంలో భాగంగా చూడవచ్చు.హైదరాబాద్‌లో మొదలైన ఒక వ్యక్తి ప్రయాణం ఆస్ట్రేలియా రాజకీయ వేదికకు చేరడం.. అక్కడ 'ది రిపబ్లికన్ పార్టీ'ని స్థాపించడం.. భారత ప్రధాని నరేంద్ర మోదీతో పార్టీ అంశాలను ప్రస్తావించడం.. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీసి కు పార్టీ ఉద్దేశాలను వివరించడం.. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతో

కేసీఆర్‌తో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పార్టీ అంశాలపై చర్చించడం.. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కావడం——ఈ పరిణామాలు సాయిని రాజ్‌కుమార్ రాజకీయ ప్రయాణానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి.అయితే పార్టీ స్థాపన ఒక ఆరంభం మాత్రమే. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడం, స్పష్టమైన




విధానాలతో ముందుకు సాగడం, సామాజిక సేవను నిరంతరం కొనసాగించడం, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడం ద్వారానే ఈ రాజకీయ ప్రయాణానికి అసలు సార్థకత లభిస్తుంది.ఒక హైదరాబాద్ వాసి ఆస్ట్రేలియా నేలపై రాజకీయ పార్టీని స్థాపించి, అక్కడి భారతీయుల స్వరానికి ఒక వేదికను నిర్మించాలనుకోవడం ఒక ప్రత్యేకమైన ప్రయత్నం. అయితే ఆ ప్రయత్నం ఎంత బలమైన ప్రజా ఉద్యమంగా మారుతుందన్నదే భవిష్యత్ రాజకీయ పరీక్ష.సాయిని రాజ్‌కుమార్ ప్రస్థానంలో అమిత్ షాతో తాజా భేటీ మరో కీలక మైలురాయి. హైదరాబాద్ నుంచి ఆస్ట్రేలియా వరకు సాగిన ఈ ప్రయాణం ఇకపై ఏ దిశగా పయనిస్తుంది? 'ది రిపబ్లికన్ పార్టీ' ఆస్ట్రేలియా రాజకీయాల్లో ఎంత మేరకు తన ముద్ర వేస్తుంది? అన్నది కాలమే సమాధానం చెప్పాల్సిన ప్రశ్న.


# పండుగ సాయన్న జయంతి, వర్ధంతి అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం జీఓ విడుదల

- ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పండుగ సాయన్నకు తెలంగాణ ప్రభుత్వం ఘన గౌరవం

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 20:**

ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం, ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఇకపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. సభలో మంత్రి వాకిటి శ్రీహరి గారు చేసిన విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇటీవల నిర్వహించిన పాపన్న గౌడ్ సభలో పండగ సాయన్న జయంతి వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం జీఓ ఆర్‌టీ నెం.1217, తేదీ 20-08-2026ను విడుదల చేసింది.జీఓ ప్రకారం ప్రతి సంవత్సరం అక్టోబర్ 22న పండుగ సాయన్న జయంతిని, డిసెంబర్ 10న పండుగ సాయన్న వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 'స్టేట్ ఫంక్షన్'గా నిర్వహించనున్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ కార్యక్రమాల నిర్వహణకు బీసీ సంక్షేమ శాఖను నోడల్ శాఖగా ప్రభుత్వం నియమించింది.పండుగ సాయన్న చరిత్ర, పోరాట స్ఫూర్తి, ధైర్యసాహసాలను భావితరాలకు తెలియజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ముదిరాజ్ సమాజం చిరకాలంగా కోరుతున్న ఈ డిమాండ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల ముదిరాజ్ సమాజం హర్షం వ్యక్తం చేస్తోంది.ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పండుగ సాయన్నకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గౌరవం కల్పించడం ముదిరాజ్ సమాజ ఆత్మగౌరవానికి దక్కిన గుర్తింపు.






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com